కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ సోమవారం 24 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 324 పేజీలు 9, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



దుబాయ్‌లో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ ఇండియా పాకిస్తాన్ మ్యాచ్‌లో యువనేత మంత్రి నారా లోకేష్ బాబు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, దర్శకుడు సుకుమార్.
న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):



గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు
## 92 శాతం మంది హాజరు
పరీక్ష నిర్వహణను దెబ్బతీసేందుకే వాయిదా కోరారని ఆరోపణలు
2

## టన్నెల్ టెన్షన్...
# ఆశలన్నీ ఆవిరేనా!

ఏ నిర్ణయానికి రాలేని నేవీ, ఆర్మీ, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

- ఆచూకీ కోసం చేస్తున్న ప్రయత్నాలు విఫలం
- బాధితుల స్థితిగతులపై సమాచారం కరువు
- కార్మికులను కాపాడాలని జూపల్లి, ఉత్తమ్ ప్రయత్నాలు
- స్వయంగా టన్నెల్‌లోకి వెళ్లిన మంత్రి జూపల్లి
- పరిస్థితులు ఆశాజనకంగా లేవని ఆందోళన
- అయినా నిరంతరం కొనసాగుతున్న ప్రయత్నం





శ్రీశైలం ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలోకి మంత్రి జూపల్లి కృష్ణారావు వెళ్లారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో కలిసి లోకో ట్రైన్‌లో టన్నెల్ లోకి వెళ్లిన మంత్రి. దాదాపు ఐదు గంటల పాటు సొరంగంలోనే గడిపారు. స్వయంగా సహాయక చర్యల్లో పాలు పంచుకుని తిరిగి బయటికి వచ్చారు. ప్రమాద స్థలం దగ్గర నుంచి ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో ఇంటర్ కాం ఫోన్‌లో మంత్రి జూపల్లి మాట్లాడారు. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు లోపల జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. ప్రమాదం జరిగిన తీరును క్షేత్రస్థాయిలో జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఇంజనీరింగ్, సహాయక బృందాలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. బయట నుంచి ..మిగతా 2లో





స్వర్ణ విమాన గోపురాన్ని
## ఆవిష్కరించిన సీఎం

గర్భాలయంపై 49.5 అడుగుల ఎత్తు, 10,857 చదరపు అడుగుల మేర ఉన్న విమానానికి 68 కిలోల బంగారంతో తాపడం పనులు

మహా పూర్ణాహుతిలో పాల్గొని పూజలు చేసిన రేవంత్ దంపతులు

రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం

ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభి షేకాలు

యాదగిరిగుట్ట ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురంగా రికార్డు సృష్టించింది. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. ఆలయ హుండీ కానుకలు, భక్తుల దాతలతో వచ్చిన 68.84 కిలోల బంగారంతో ప్రధానాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయించారు. యాదగిరిగుట్ట ఆలయంలో బంగారు గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన ..మిగతా 2లో



2

40 నిమిషాల్లోనే...
## శంషాబాద్ టు ఫ్యూచర్ సిటీ
మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన



2

ఇక మద్యం ప్రియులకు...
## కొత్త బ్రాండ్ల రుచి
రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం

మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి సర్కార్ ఆమోదం

నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కొత్త కంపెనీలకు అనుమతులు

విద్యార్థులు
# శాస్త్ర వేత్తలుగా ఎదగాలి

ఇస్రోను స్ఫూర్తిగా తీసుకుని సైన్స్ కేంద్రాలను సందర్శించాలి

పిల్లలలో ఊబకాయం నాలుగు రెట్లు పెరిగింది

ఆరోగ్య సమస్యపై ప్రధాని మోదీ ఆందోళన



న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్ 119వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ)ను ప్రశంసిస్తూ, భారత సైన్స్ బాలుడు అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపడంలో శతాబ్దం పూర్తి చేశాడని ప్రధాని మోదీ అన్నారు. కనీసం ఒక రోజు అయినా శాస్త్రవేత్తలుగా ఉండాలని, సైన్స్‌కు సంబంధించిన కేంద్రాలను సందర్శించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రధానిజి "చాంపియన్స్ ట్రోఫీ ఈ రోజుల్లో జరుగుతోంది, కానీ ఈ రోజు నేను మీ అందరితో క్రికెట్ గురించి మాట్లాడను బదులుగా, భారతదేశం అంతరిక్షంలో సాధించిన అద్భుతమైన శతాబ్దం గురించి మాట్లాడుతాను. గత నెలలో, దేశం ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని చూసింది. కాలక్రమేణా, అంతరిక్ష ప్రయాణంలో మన విజయాల జాబితా పెరుగుతూనే ఉంది. అది లాంచ్ వెహికల్‌ను నిర్మించడం, చంద్రయాన్, మంగళయాన్, ఆదిత్య-1 విజయం లేదా అంతరిక్షంలోకి 104 ఉపగ్రహాలను ప్రయోగించే అపూర్వమైన మిషన్‌ను నిర్వహించడం అని ఆయన అన్నారు. ఇటీవలి సంవత్సరాలలో ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, మా అంతరిక్ష శాస్త్రవేత్తల బృందంలో, మహిళా శక్తి భాగస్వామ్యం నిరంతరం పెరుగుతోంది. అంతరిక్ష ..మిగతా 2లో

అంగన్‌వాడీల్లో 14,236 పోస్టుల భర్తీకి
## సర్కారు ఆమోదం
ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక, జిల్లాల వారీగా నోటిఫికేషన్లు
2

పాక్‌కు దగ్గర అవుతున్న
## బంగ్లాదేశ్
2
1971 తరువాత తొలిసారి వాణిజ్య ఒప్పందం



పాక్‌పై భారత్
## ఘన విజయం
242 పరుగుల టార్గెట్‌ను నిర్ధేశించిన పాకిస్తాన్

నాలుగు వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో విజయాన్ని సాధించిన భారత్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ మెగా టోర్నీలో భాగంగా దుబాయ్ వేదికగా దాయాది పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో టీమిండియా విజయభేరి మోగించింది. ఈ గెలుపుతో భారత్ తమ సెమీస్ బెర్త్‌ను ఖారారు దాదాపు ఖారారు చేసుకున్నట్లే. పాకిస్తాన్ నిర్ధేశించిన 242 పరుగుల టార్గెట్‌ను భారత్ కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి ..మిగతా 2లో

ఓఆర్ఆర్ నిర్మాణానికి భూసేకరణ
## అధికారుల నియామకం
189.9 కి.మీ. పొడవున ఓఆర్ఆర్


23 మండలాలు, 121 గ్రామాల మీదుగా నిర్మాణం



అమరావతి ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): రాజధాని అమరావతికి వడ్డాణంలా భాసిల్లే, మధ్య కోస్తా ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. ఓఆర్ఆర్ భూసేకరణ అధికారులుగా ఐదు జిల్లాలకు ..మిగతా 2లో

ఏఐసీసీ సమావేశాల
## తేదీలు ఖరారు
ఏప్రిల్ 8, 9 తేదీల్లో

అహ్మదాబాద్ వేదికగా కాంగ్రెస్ సమావేశాలు



న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ కీలక సమా వేశాలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదిక కానుంది. గతేడాది డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన నవ సత్యాగ్రహంలో తీసుకున్న నిర్ణయాలకనుగుణంగా ..మిగతా 2లో

నేటి నుండి ఏపీ
## అసెంబ్లీ సమావేశాలు
హాజరుకానున్న వైసీపీ ఎమ్మెల్యేలు.. ప్రతిపక్ష హెూదా కోసం వైసీపీ డిమాండ్



అమరావతి ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ..మిగతా 2లో

# ఏఐసీసీ సమావేశాల తేదీలు ఖరారు


మొదటి పేజీ తరువాయి...

ఏప్రిల్ 8, 9 తేదీల్లో ఇక్కడ ఏఐసీసీ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 8న సీడబ్ల్యూసీ సమావేశం, ఏప్రిల్ 9న ఏఐసీసీ ప్రతినిధుల సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ రెండు సమావేశాలకు మల్లికార్జున ఖర్గే అధ్యక్షత వహిస్తారన్నారు. కీలక భేటీలో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నేతలను ఒక చోటకు చేర్చడమే కాకుండా భాజపా ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఎదురయ్యే సవాళ్లు, రాజ్యాంగం, దాని విలువలపై నిరంతరం జరుగుతున్న దాడిపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, పార్టీ జాతీయ ఆఫీస్ బేరర్లు, సీనియర్ నేతలు, ఇతర ప్రతినిధులు పాల్గొననున్నారు.

# ఓఆర్ఆర్ నిర్మాణానికి భూసేకరణ అధికారుల నియామకం

మొదటి పేజీ తరువాయి...

ఐదుగురు సంయుక్త కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని 23 మండలాల్లో, 121 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ వెళుతోంది. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లు. ప్రస్తుతం ఉన్న కోల్‌కతా-చెన్నై జాతీయరహదారి నుంచి ఓఆర్ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు అనుసంధాన రహదారులను నిర్మించనున్నారు. 189.9 కి.మీ. ఓఆర్ఆర్‌కు ఇటీవల ఆమోదం తెలిపిన ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ.. విజయవాడ తూర్పు బైపాస్ అవసరం లేదని తేల్చేసింది. దానికి ప్రత్యామ్నాయంగా రెండు లింక్ రోడ్ల నిర్మాణానికి అవకాశం కల్పించింది. హైదరాబాద్‌లో గచ్చిబౌలి వైపు నుంచి ఓఆర్ఆర్‌కి అనుసంధానం ఉన్నట్లే.. చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిలో విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజ నుంచి తెనాలి సమీపంలోని నందివెలుగు వరకు 17 కి.మీ. మేర ఆరు వరుసల అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు. దీని కోసం మూడు ఎలైన్‌మెంట్లను ఎన్‌హెచ్ఏఐ సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. గుంటూరు బైపాస్‌లో బుడంపాడు నుంచి నారాకోడూరు వద్ద ఓఆర్ఆర్ వరకు నాలుగు వరుసలుగా రహదారిని విస్తరిస్తారు. దీనికి మూడు ఎలైన్‌మెంట్లు సిద్ధం చేశారు. ఎన్‌హెచ్ఏఐ నుంచి వెళ్లిన ఓఆర్ఆర్ ఎలైన్‌మెంట్‌లో స్వల్ప మార్పుచేర్పులతో కూడిన ప్రతిపాదన, రెండు లింక్ రోడ్ల ఎలైన్‌మెంట్ల ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపాక, వాటిని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్)కు పంపిస్తారు. అక్కడ తుది ఆమోదం తెలుపుతారు. ఓఆర్ఆర్ భూసేకరణకు సర్వే నంబర్ల వారీగా నోటిఫికేషన్ జారీచేస్తారు. 21 రోజులు గడువిచ్చి, అభ్యంతరాలు తెలిపిన వారితో జేసీ.. సమావేశాలు నిర్వహించి వారి వినతులు వింటారు. వాటిని జేసీ, ఎన్‌హెచ్ఏఐ స్థాయిలో పరిష్కరిస్తారు. అదే సమయంలో క్షేత్రస్థాయిలో జాయింట్ మెజర్‌మెంట్ సర్వే చేసి, పెగ్ మార్కింగ్ వేస్తారు. జేసీ వద్ద అభ్యంతరాలన్నీ పరిష్కారమయ్యాక 3డి నోటిఫికేషన్ జారీచేస్తారు. అంటే ఆయా సర్వే నంబర్లలో భూములు కేంద్రం అధీనంలోకి వెళ్లినట్లవుతుంది. ఆ తర్వాత 3జి3 నోటిఫికేషన్ ఇస్తారు. పరిహారం ఇచ్చేందుకు అవార్డు జారీచేస్తారు. ఏ సర్వే నంబరులో ఎంత భూమి ఉంది, ఎన్ని నిర్మాణాలున్నాయి, వాటి యజమాని ఎవరనేది అందులో ఉంటుంది. అనంతరం భూసేకరణ నిధుల కోసం ఆ వివరాలు ఎన్‌హెచ్ఏఐకి పంపుతారు. ఆ సొమ్మును ఎన్‌హెచ్ఏఐ అందజేస్తే, భూ యజమానులకు ఆన్‌లైన్‌లో చెల్లిస్తారు. తర్వాత భూములను జేసీ తమ ఆధీనంలోకి తీసుకొని, ఎన్‌హెచ్ఏఐ పేరిట మ్యుటేషన్ చేస్తారు. భూసేకరణ ప్రక్రియ జరుగుతుండగానే డీపీఆర్ సిద్ధం చేస్తూ, మరోవైపు వివిధ అనుమతులను ఎన్‌హెచ్ఏఐ ఇంజినీర్లు తీసుకోనున్నారు.




### ఓఆర్ఆర్ వెళ్లే జిల్లాలు గ్రామాలు

ఎన్టీఆర్ జిల్లాలో కంచికచర్ల మండలంలోని కంచికచర్ల, పెరెకలపాడు, గొట్టుముక్కల, మున్నలూరు, మొగులూరు, కునికినపాడు వీరులపాడు మండలంలోని పొన్నవరం, జగన్నాథపురం, జుజ్జూరు, చెన్నారావుపాలెం, తిమ్మాపురం, గూడెం మాధవరం, అల్లూరు, నరసింహారావుపాలెం జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, కుంటముక్కల, దుగ్గిరాలపాడు, పెట్రంపాడు, గంగినేనిపాలెం, నందిగామ, కోడూరు మైలవరం మండలంలోని మైలవరం, పొందుగుల, గణపవరం

ఏలూరు జిల్లాలో ఆగిరిపల్లి మండలంలోని బొడ్డనపల్లె, గరికపాటివారికండ్రిక, పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, ఆగిరిపల్లి, చొప్పరమెట్ల, నరసింగపాలెం, సగ్గూరు, కృష్ణవరం, సురవరం, కల్లటూరు

కృష్ణా జిల్లాలో బాపులపాడు మండలంలోని బండారుగూడెం, అంపాపురం గన్నవరం మండలంలోని సగ్గురు ఆమని, బల్లిపర్రు, బుతుమిల్లిపాడు ఉంగుటూరు మండలంలోని పెద్దఅవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు, తేలప్రోలు, వెలినూతల, వెల్దిపాడు, తరిగొప్పుల, వేంపాడు, బొకినాల, మానికొండ కంకిపాడు మండలంలోని మారేడుమాక, కోలవెన్ను, ప్రొద్దుటూరు, కొణతనపాడు, దావులూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లె, కుందేరు తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, చినపులిపాక, బొడ్డపాడు, నార్త్ వల్లూరు, సౌత్ వల్లూరు

గుంటూరు జిల్లాలో మంగళగిరి మండలంలోని కాజ, చినకాకాని తాడికొండ మండలంలోని పాములపాడు, రావెల మేడికొండూరు మండలంలోని సిరిపురం, వరగాని, మందపాడు, మంగళగిరిపాడు, డోకిపర్రు, విశదల, పేరేచర్ల, వెలవర్తిపాడు, మేడికొండూరు పెదకాకాని మండలంలోని నంబూరు, దేవరాయ బొట్లపాలెం, అనుమర్లపూడి దుగ్గిరాల మండలంలోని చిలువూరు, కంఠంరాజు కొండూరు, ఈమని, చింతలపూడి, పెనుమూలి కొల్లిపర మండలంలోని వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం, అత్తోట తెనాలి మండలంలోని కొలకలూరు, నందివెలుగు, గుడివాడ, అంగలకుదురు, కఠేవరం, సంగం జాగర్లమూడి చేబ్రోలు మండలంలోని గొడవర్రు, నారాకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి, శేకూరు వట్టిచెరుకూరు మండలంలోని కొర్నెపాడు, అనంతవరప్పాడు, చమళ్లమూడి, కుర్నూతల

గుంటూరు తూర్పు మండలంలోని ఏటుకూరు, గుంటూరు, బుడంపాడు: గుంటూరు పశ్చిమ మండలంలోని పొత్తూరు, అంకిరెడ్డిపాలెం

పల్నాడు జిల్లాలో.. అమరావతి మండలంలోని లింగాపురం, ధరణికోట, దిడుగు, నెమలికల్లు పెదకూరపాడు మండలంలోని ముస్సాపురం, పాటిబండ్ల, జలాల్‌పురం, కంభంపాడు, తాళ్లూరు, లింగంగుంట్ల, కాశిపాడు గ్రామాలు.

# ఇక మద్యం ప్రియులకు కొత్త బ్రాండ్ల రుచి



**హైదరాబాద్ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దీనికోసం రేవంత్ ప్రభుత్వం అదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం లభించనుంది. అయితే అనుమతులకు ముందు నాణ్యత, ప్రమాణాలపై సెల్ఫ్ సర్టిఫికేషన్ తీసుకోనుంది. ఆయా కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సెల్ఫ్ సర్టిఫికేషన్ జత పరచాలని టీజీబీసీఎల్ ప్రకటనలో తెలిపింది. అయితే నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వనున్నారు. ఇదిలాఉంటే గతంలో తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్మకోవడానికి టీజీ బీసీఎల్‌అనుమతులు ఇవ్వడం జరిగింది. అనుమతులు పొందిన సోమ్ డిస్టిలరీస్ పై పలు ఆరోపణలు రావడంతో ఈ కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. సోమ్ డిస్టిలరీస్ పై వచ్చిన ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం తెలిసిందే. కొత్తగా అనుమతులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీఎల్‌ను ఆదేశించింది. ఈ మేరకు బెవరేజ్ కార్పొరేషన్ తెలంగాణలో టీజీబీసీఎల్ నందు రిజిస్టర్ కాని కొత్త సప్లయిర్స్ కు అనుమతులు ఇవ్వడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజుల పాటు ఆన్‌లైన్‌లో పెట్టాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులపై వచ్చే అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కాబడి, సరఫరా చేస్తున్న సప్లయిర్స్ ప్రస్తుతం ఉన్న పద్ధతుల్లోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ బెవరేజ్ కార్పొరేషన్ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, కొత్త మద్యం బ్రాండ్లపై నిర్ణయం తీసుకోనున్నారు.

# గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు 92 శాతం మంది హాజరు

**అమరావతి ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా వేయడం కుదరదు అంటూ ఏపీ ప్రభుత్వానికి స్పష్టం చేసిన ఏపీపీఎస్సీ షెడ్యూల్ ప్రకారమే ఎగ్జామ్ ను నిర్వహించింది. అయితే, గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 92,250 మంది అభ్యర్థుల్లో 86,459 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. వారిలో 92శాతం మంది హాజరయ్యారని ఏపీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు 92 శాతం మంది హాజరైనట్లు ఏపీపీఎస్సీ ప్రకటనలో తెలిపింది. అయితే పరీక్ష వాయిదా వేయకుండా నిర్వహించడంపై ఏపీపీఎస్సీ తీరుపై కొందరు అభ్యర్థులు అభ్యంతరం తెలిపారు. పరీక్షకు హాజరు కాకుండా నిరసన వ్యక్తం చేశారు. గ్రూప్-2 నోటిఫికేషన్‌లోని రోస్టర్ విధానంలో పొరపాట్లు జరిగాయనేది కొందరు అభ్యర్థుల ప్రధాన వాదన. ఈ క్రమంలోనే, ఏపీలోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వంలో నోటిఫికేషన్ ఇవ్వగా అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ తమకు మద్దతు ఇచ్చిందని రోస్టర్ విధానంలోని పొరపాట్లు సరిచేయాలని డిమాండ్ చేసిందని గుర్తు చేశారు. కానీ ఎన్నికలు రావడంతో గ్రూప్- 2 మెయిన్స్ వ్యవహారం సైడ్ అయిపోయిందని ఆరోపించారు. గ్రూప్- 2 నోటిఫికేషన్‌లో జీవో 77 అమలు చేస్తున్నట్లు ఏపీపీఎస్సీ తెలిపిందని, ఈ జీవో ప్రకారం మహిళలకు హారిజంటల్ రిజర్వేషన్ అమలు చేయొద్దని ఉన్నప్పటికీ మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. ఈ రోస్టర్ విధానాన్ని సరి చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా.. అవేమీ పట్టించుకోకుండా గ్రూప్-2 మెయిన్స్ నిర్వహించారని అభ్యర్థులు మండిపడుతున్నారు.

ఇదిలావుంటే అభ్యర్థుల ఆరోపణలపై ఏపీపీఎస్సీ ఏపీపీఎస్సీ కీలక వ్యాఖ్యలు చేసింది. పరీక్ష నిర్వహణను దెబ్బతీసేందుకే మెయిన్స్‌కు క్వాలిఫైకాని కొందరు వాయిదా కోరారని ఆరోపించింది. ఈ నోటిఫికేషన్ రద్దు చేస్తే, మళ్లీ కొత్తగా పరీక్ష రాసేందుకు అవకాశం పొందాలనుకుంటున్నారంటూ, ఈ వ్యవహారంలో కోచింగ్ సెంటర్లపైనా అనుమానం వ్యక్తం చేసింది. రోస్టర్ పాయింట్ల విషయాన్ని నోటిఫికేషన్‌లో చెప్పలేదని. గ్రూప్-2 మెయిన్స్‌పై హైకోర్టు మార్గనిర్దేశం ప్రకారమే వెళున్నట్లు తెలిపింది. పరీక్ష సకాలంలో జరగకపోతే నిజమైన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, కష్టపడిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. దాంతోపాటు, ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా కోడ్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది.

### 2023 డిసెంబర్ 7న 899 పోస్టులకు గ్రూప్-2 నోటిఫికేషన్

ఇక గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 899 పోస్టులు భర్తీ చేసేందుకు 2023 డిసెంబర్ 7న గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షను గత ప్రభుత్వం నిర్వహించింది.

# నేటి నుండి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి...

ప్రసంగించనున్నారు. అనంతరం సభ మరుసటి రోజుకు వాయిదా పడుతుంది. సభ వాయిదా పడిన తర్వాత బీఏసీ సమావేశంలో ఎన్ని రోజులపాటు సమావేశాలు నిర్వహించాలి.ఏ రోజు ఏ అంశంపై చర్చించాలి, అనే ఎజెండాను ఖరారు చేస్తారు. మొత్తం రెండు లేదా మూడు వారాల పాటు సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అని పట్టుబట్టే అవకాశాలున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాసమస్యలపై గొంతువిప్పేది తాము మాత్రమే కాబట్టి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా కోరుతూ ఇప్పటికే హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్‌ను హైకోర్టు కోరినా ఇప్పటివరకూ తన అభిప్రాయాన్ని చెప్పలేదు. ఈ క్రమంలో ప్రతిపక్ష హోదాపై మళ్లీ రాజకీయాలు వేడెక్కాయి. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు అసెంబ్లీకి వెళ్ళాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఎవరికో భయపడి అసెంబ్లీకి వెళ్లడంలేదని, ప్రజా సమస్యలపై పోరాడేందుకు వెళ్తున్నామన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని ఆరోపించారు. జగన్‌కు సరైన భద్రత కూడా ఇవ్వడంలేదని, దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు వైవీ సుబ్బారెడ్డి. అసెంబ్లీ ప్రాంగణంలో కట్టుదిట్టంగా నిబంధనలు అమలు మరోవైపు అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రాంగణంలో నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. పాసులు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించనున్నారు.

# విద్యార్థులు శాస్త్ర వేత్తలుగా ఎదగాలి

మొదటి పేజీ తరువాయి...

రంగం మా యువతకు ఇష్టమైనదిగా మారింది. జీవితంలో ఉత్తేజకరమైనది ఏదైనా చేయాలనుకునే మా యువతకు, అంతరిక్ష రంగం వారికి అద్భుతమైన ఎంపికగా మారుతోంది. రాబోయే కొద్ది రోజుల్లో, మేము జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటాము. దీని గురించి నాకు ఒక ఆలోచన ఉంది, దీనిని 'ఒక శాస్త్రవేత్తగా ఒక రోజు' అని పిలుస్తారు. మీరు ఏ రోజునైనా ఎంచుకోవచ్చు. మీరు పరిశోధన ప్రయోగశాల లేదా అంతరిక్ష కేంద్రం వంటి ప్రదేశాలను సందర్శించాలని ప్రధానమంత్రి అన్నారు. పిల్లల్లో ఊబకాయం గురించి ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలలో ఊబకాయం నాలుగు రెట్లు పెరిగిందని ప్రధానమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. "ఆరోగ్యకరమైన మరియు ఆరోగ్యవంతమైన దేశంగా మారాలంటే, మనం ఊబకాయం సమస్యను పరిష్కరించాలి. ఒక అధ్యయనం ప్రకారం, నేడు ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఊబకాయం కేసులు రెట్టింపు అయ్యాయి, కానీ పిల్లలలో ఊబకాయం సమస్య కూడా నాలుగు రెట్లు పెరిగింది. అందువల్ల, మీరు ప్రతి నెలా 10 శాతం తక్కువ నూనె వాడాలని నిర్ణయించుకోవాలి. మీరు వంట కోసం కొనుగోలు చేసేటప్పుడు 10 శాతం తక్కువ నూనె కొనాలని నిర్ణయించుకోవచ్చు. ఊబ కాయాన్ని తగ్గించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు అవుతుంది. మన ఆహారపు అలవాట్లలో చిన్న మార్పులు చేయడం ద్వారా, మన భవిష్యత్తును బలంగా, ఫిట్‌గా వ్యాధి రహితంగా మార్చుకోవచ్చు" అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రధాని మోదీ ప్రశంసించారు.

# 40 నిమిషాల్లోనే శంషాబాద్ టు ఫ్యూచర్ సిటీ

**హైదరాబాద్ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్‌కు సంబంధించిన సర్వే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు కొనసాగుతున్న మెట్రో సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ల వరుసలో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత దిశగా అడుగులు పడుతున్నాయని, ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత గ్రీన్ సిటీగా ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది సీఎం సంకల్పం అని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు. దాదాపు పదిహేను వేల ఎకరాలలో విస్తరించనున్న భవిష్య నగరిని కాలుష్య రహిత నగరంగా రూపొందించడంతో పాటు, దానికి అంతర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.

### ఆకర్షణీయంగా మెట్రో స్టేషన్లను అభివృద్ధి

ఎయిర్ పోర్ట్ నుండి మీర్ ఖాన్ పేట్‌లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీకై జరుగుతున్న సర్వే పనులను ఎన్వీఎస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటనలో పరిశీలించారు. డీపీఆర్ కోసం జరుగుతున్న సర్వే పనులపై సంబంధిత అధికారులకు మెట్రో ఎండీ అనేక సూచనలు చేశారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుందని, అది ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్తగా ఏర్పాటు కాబోయే మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి రోడ్డుమీదుగా 5 కిలోమీటర్లు మెట్రో మార్గం ముందుకు సాగుతుంది. అనంతరం పెద్ద గొల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్‌కి చేరుతుందని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా అక్కడ బహదూర్ గుడాలో ఉన్న దాదాపు 1,000 నుండి 1,500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్ గుడా, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

### ఆకర్షణీయమైన చెట్లను, గ్రీనరీని అభివృద్ధి చేస్తాం

రావిర్యాల్ ఎగ్జిట్ నుండి ఇప్పటికే నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు దాదాపు 22 కిలోమీటర్లు కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగుడా, మీర్ ఖాన్ పేట్ వరకు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో 100 మీటర్లు (328 అడుగులు) వెడల్పున నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో 22 మీటర్లు (72 అడుగులు) మెట్రో రైల్‌కి కేటాయించారన్నారు. మెట్రో రైల్‌కి కేటాయించబడిన రోడ్ మధ్య స్థలంలో మెట్రో రైల్ కారిడార్ ఎట్ గ్రేడ్ (భూ తలంపై) మెట్రోగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ విశాలమైన రోడ్ మధ్యలో అదే లెవెల్‌లో మెట్రో రైల్ ఉంటే దానికి ఇరువైపులా మూడు లేన్ల ప్రధాన రహదారి ఉంటుందని, మెట్రోను, ప్రధాన రహదారిని విభజిస్తూ ఆకర్షణీయమైన చెట్లను, గ్రీనరీని అభివృద్ధి చేస్తామని, ప్రధాన రహదారికి ఇరువైపులా మరల రెండు సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

# అంగన్‌వాడీల్లో 14,236 పోస్టుల భర్తీకి సర్కారు ఆమోదం

**హైదరాబాద్ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో భారీ సంఖ్యలో పోస్టులను ప్రభుత్వం భర్తీచేయబోతోంది. అంగన్‌వాడీ టీచర్ పోస్టులు 6,399, హెల్పర్ పోస్టులు 7,837 కలిపి 14,236 పోస్టుల భర్తీ దస్త్రంపై మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం సంతకం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జిల్లాస్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉద్యోగ నోటిఫికేషన్లు జారీకానున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఇన్ని ఉద్యోగాల భర్తీకి ప్రయత్నాలు జరగడం ఇదే తొలిసారి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం, చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను అందించేందుకు వీలుగా అంగన్‌వాడీ ఉపాధ్యాయ, సహాయకుల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది.పదవీ విరమణ చేయనున్న వారితోనూ కలిపి రాష్ట్రంలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో కేంద్రంలో టీచర్‌తో పాటు హెల్పర్ తప్పనిసరి. గతంలో ఈ పోస్టులకు ఎంపికైన వారిలో పలువురు రాజీనామాలు చేయడం, ఇప్పటికే పనిచేస్తున్న వారికి సూపర్‌వైజర్లుగా పదోన్నతులు రావడంతో సిబ్బంది కొరత నెలకొంది. 65 ఏళ్ల వయసు నిండిని పలువురు పదవీవిరమణ చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్నవారిలో 65 ఏళ్ల వయసు దాటిన టీచర్లు 3,914 మంది ఉన్నారు. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం వీరందరూ పదవీవిరమణ చేయనున్నందున ఆ పోస్టులనూ నోటిఫికేషన్లో పేర్కొనేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

### ఇంటర్మీడియట్ అర్హత తప్పనిసరి

గతంలో అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు కనీసం పదో తరగతి పాసై ఉండాలన్న నిబంధన ఉండేది. కేంద్రం జారీ చేసిన నూతన మార్గదర్శకాల ప్రకారం, టీచర్‌తో పాటు హెల్పర్లకు కనీసం ఇంటర్ పాసైన అనుభవం ఉండాలి. దీంతో ఇంటర్మీడియట్ అర్హతను తప్పనిసరి చేయనున్నారు. అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్లుగా కేంద్రం పేర్కొంది.

### 567 మంది సహాయకులకు టీచర్లుగా పదోన్నతి

కేంద్రప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీలో 50 శాతం సహాయకులకు కేటాయించాలి. అయితే ప్రస్తుతం పనిచేస్తున్న సహాయకుల్లో టీచర్లుగా పదోన్నతి పొందేందుకు చాలా మందికి విద్యార్హతలు లేవు. ఇంటర్మీడియట్ పాసైన హెల్పర్లు 567 మంది మాత్రమే ఉన్నట్లు శిశు సంక్షేమశాఖ గుర్తించింది. వారందరికీ పదోన్నతులు లభించే అవకాశాలున్నాయి.

### మొత్తం ఖాళీలు

పదవీ విరమణ చేయనున్న సిబ్బంది: 3,914
టీచర్ పదోన్నతులకు అర్హులైన సహాయకులు 567
ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టులు 1,918
ఖాళీగా ఉన్న సహాయకుల పోస్టులు 7,837
భర్తీ చేయనున్న మొత్తం పోస్టులు 14,236

# టన్నెల్ టెన్షన్... ఆశలన్నీ ఆవిరేనా!

మొదటి పేజీ తరువాయి...

ప్రమాదస్థలికి సొరంగంలో మధ్య దూరం 13.5 కి.మీ. సొరంగం నుంచి బయటకు వచ్చిన తర్వాత మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ 8 మంది కార్మికుల పరిస్థితి ఆశాజనకంగా లేదన్నారు. కార్మికుల ఆచూకీ లభ్యం కావడానికి మరో రెండు మూడు గంటల సమయం పడుతుందన్నారు. "100 మిటర్లలోనే సమస్య ఉంది. నీరు, బురద ఎక్కువగా ఉంది. రాత్రి కూడా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద 33 గంటలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ప్రమాద స్థలానికి 50 మీటర్ల చేరువకు ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెళ్లగలిగాయి. 50 మీటర్లకు మించి ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది వెళ్లలేక పోతున్నాయి. భారీగా మట్టి, బురద పేరుకోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ప్రతికూల పరిస్థితులను అధిగమించే ప్రయత్నంలో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లో నేవీ సిబ్బంది కూడా పాల్గొనున్నారు. రాత్రికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు నేవీ బృందం చేరుకోనున్నారు. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనుల్లో ఘోర ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. శనివారం ఉదయం సొరంగం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలడంలో 8 మంది లోపలే చిక్కుకుపోయారు. అందులో ఇద్దరు ఇంజనీర్లు, మరో ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారు. వారిని కాపాడేందుకు అధికారులు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. కానీ బాధితులు సొరంగంలో 14 కిలోమీటర్ల లోపల శిథిలాలు, బురదలో చిక్కుకుపోవడంతో బయటికి తీసుకురావడం కష్టంగా మారింది.

# పాక్‌పై భారత్ ఘన విజయం

మొదటి పేజీ తరువాయి...

42.3 ఓవర్లలో ఊదిపడేసింది.భారత బ్యాటర్లలో విరాట్ కోహ్లి సూపర్ సెంచరీతో మెరిశాడు. రోహిత్ శర్మ ఔటయ్యక క్రీజులోకి విరాట్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తొలుత శుబ్‌మన్ గిల్‌తో కలిసి విలువైన పార్ట్‌నర్‌షిప్ నెలకొల్పిన కోహ్లి ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్‌తో కలిసి మ్యాచ్ విన్నింగ్ భాగస్వామ్యం నమోదు చేశాడు. ఈ క్రమంలో 111 బంతుల్లో తన 51వ వన్డే సెంచరీ మార్క్‌ను కింగ్ కోహ్లి అందుకున్నాడు.

# స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించిన సీఎం

మొదటి పేజీ తరువాయి...

దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశ్వీరాదం ఇచ్చారు. ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభిషేకాలను ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉత్తర తిరువీధిలో నారసింహ హోమం, మహా కుంభాభిషేకంతో పాటు పంచకుండాత్మక యాగం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హోమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్టించి 108 మంది రుత్వికులు యజుర్వేదాలు ఆలపించారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు.

### దివ్య విమాన రాజగోపురం విశేషాలు

ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య,పక్ష్య,గరుడ, సుపర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్ష్మి, గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి.

# పాక్‌కు దగ్గర అవుతున్న బంగ్లాదేశ్

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** 1971 తర్వాత తొలిసారి పాక్-బంగ్లా మధ్య ప్రత్యక్ష వాణిజ్యం 1971 తర్వాత తొలిసారి పాకిస్థాన్, బంగ్లాదేశ్ ప్రత్యక్ష వాణిజ్యాన్ని పునఃప్రారంభించాయి. షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత యూనస్ నేతృత్వంలో బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. భారత్‌కు దూరం జరుగుతూ పాకిస్థాన్ అనుకూల వైఖరిని ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు బలోపేతం అవుతున్నాయి. 1971లో పాక్, బంగ్లాదేశ్‌లు విడిపోయిన తర్వాత తొలిసారిగా ప్రత్యక్ష వాణిజ్యాన్ని పునఃప్రారంభించాయి. ప్రభుత్వం ఆమోదించిన మొదటి కార్గో కరాచీలోని పోర్ట్ ఖాసిమ్ నుంచి ఢాకాకు బయలుదేరినట్లు పలు మీడియా వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి ప్రారంభంలో ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ 50 వేల టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు అంగీకరించడంతో ఈ ఒప్పందం ఖరారు అయినట్లు తెలుస్తోంది. 1971 తర్వాత మొదటిసారిగా పాకిస్థాన్ నేషనల్ షిప్పింగ్ కార్పోరేషన్ నౌక బంగ్లాదేశ్ ఓడరేవుకు తమ ప్రభుత్వ సరుకును తీసుకెళ్తోంది. ఇది ఇరుదేశాల మధ్య సముద్ర వాణిజ్య సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది" అని ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ వార్తాపత్రిక పేర్కొంది. ఈ రవాణా రెండు దశల్లో పూర్తవుతుందని, ప్రస్తుతం 25వేల టన్నుల బియ్యం తరలించారని వెల్లడించింది. మరో 25 వేల టన్నుల బియ్యం మార్చి ప్రారంభంలో పంపే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గత ఏడాది డిసెంబర్‌లో 53 ఏళ్లలో తొలిసారి పాక్ నుంచి నేరుగా బంగ్లాకు తొలికార్గో షిప్ వచ్చినట్లు అప్పట్లో స్థానిక మీడియా కథనాలు వెలువడ్డాయి. పనామా జెండాతో ఉన్న ఆ నౌక 811 కంటైనర్లలో సోడాయాష్, మార్బుల్ బ్లాక్, ముడి వస్త్రాలు, చక్కెర, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల వంటి వాటిని మోసుకొచ్చిందని వార్తా సంస్థలు వెల్లడించాయి.

## శివరాత్రి వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**మహేశ్వరం, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని మహేశ్వరం మండల కేంద్రంలో ఈ నెల 26 తేదీన నుండి 4 రోజుల పాటు జరగబోయే శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వములకు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు శివరాత్రి రోజు వస్తానని సబితా రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాడమోని ప్రభాకర్, ఆనందం, నవీన్ సుధీర్ గౌడ్, సంజయ్ దేశముఖ్ తదితరులు పాల్గొన్నారు

## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి: కార్పొరేటర్ చేతన



**హబ్సిగూడ, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ లోని వీధి నెంబర్ -7 దగ్గర డాక్టర్ ధీరజ్ పెయిన్ రిలీఫ్ సెంటర్ ని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన ఆదివారం సందర్శించారు. డాక్టర్ ధీరజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా రోగులకు పరీక్షలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధీరజ్ ని కార్పొరేటర్ అభినందిస్తూ రోగులకి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్పొరేట్ కాలంలో తనవంతు బాధ్యతగా ఒకరోజు ఉచితంగా రోగులను పరీక్షించడం చాలా సంతోషమని కార్పొరేటర్ డాక్టర్ ని అభినందించారు. నిరుపేదలకు ప్రతినెల ఒక రోజు ఉచిత వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధీరజ్ పెయిన్ రిలీఫ్ సెంటర్ ప్రతినిధులు కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చెల్లోజు ఎల్లాచారి, పెంటం శైలేందర్ ,కట్ట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమ్ కేర్ ఆసుపత్రిని ప్రారంభించిన తీగల



**మహేశ్వరం, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** తక్కువ ఖర్చుతో పేదలకు నాణ్యమైన వైద్యం ప్రైమ్ కేర్ హాస్పిటల్ యాజమాన్యం అందించాలని మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నూతనంగా నిర్మించిన ప్రైమ్ కేర్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తీగల ప్రైమ్ కేర్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడుతూ వ్యాధుల భారిన పడిన రోగులకు మంచి చికిత్స అందించాలని ఎటువంటి లోపం లేకుండా రోగులను చూడాలని తీగల కోరారు. పరిసర ప్రాంతాలలో ఉన్న వారు ప్రైమ్ కేర్ హాస్పిటల్ ను వినియోగించుకోవాలని తెలిపారు. పేదలకు నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ కేర్ హాస్పిటల్ వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

## పత్రికా ప్రమాణాలు పెరిగేందుకు సంఘాలు దోహద పడాలి

**అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా. మండలి బుద్ధప్రసాద్**




**కూచిపూడి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** పత్రికా ప్రమాణాలు పెరిగేందుకు సంఘాలు దోహదం చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం కూచిపూడిలోని ఎస్ఎస్ఎల్ కన్వెన్షన్ సెంటర్లో అఖిల భారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య కేంద్ర కార్యవర్గ సమావేశాలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రధాన కార్యదర్శి చలాది పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పత్రికారంగంలోని ఉద్యోగ, పాత్రికేయ సంఘాలు ఉద్యోగుల సమస్యల పరిష్కారంతోపాటు భద్రతకు, పత్రికా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేయాలని కోరారు.

## శ్రీకాళహస్తి దేవాలయానికి టీవీల బహుకరణ



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి నెల్లూరు జిల్లా పూడిపర్తి గ్రామ వాస్తవ్యులు సారంగం రామచంద్రయ్య సారంగం ప్రమీల శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి సుమారు లక్ష రూపాయలు విలువ చేసే 55 ఎల్ఈడి టీవీల్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వణాధికారి టి.బాపిరెడ్డి విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో డిఎస్పి నరసింహమూర్తి టూ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు తిమ్మప్ప ఆలయ డిప్యూటీఈవో కృష్ణారెడ్డి ప్రదీప్ సారథి పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు



**కారేపల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సేవాలాల్ ఆశీస్సులు ఉండాలని బంజారా సంఘం నాయకులు అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో ఆదివారం సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గిరిజన లంబాడీల సంఘం నాయకులు బానోత్ రాములు నాయక్, వాంకుడోత్ గోపాల్ నాయక్, భూక్య హర్యా నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు అధికారికంగా, వైభవంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహా భోగ్ భండారో, మహా అన్నప్రసాదాన్ని ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జయంతి ఉత్సవాలకు హాజరైన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక (లైవ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, బంజారా నాయకులు, అధికారులు, అనాధికారులు, ఇతర కులవర్గాల నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ అందరి సమక్షంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం జరుపుకోవడం సంతోషకరమన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో భాగంగా ఉత్సవాలు జరుగుతున్న సమయంలో కొన్ని కులసంఘాల వారు కార్యక్రమం మధ్యలో స్థలాన్ని ఆక్రమించారని వినతి పత్రాలు అందించడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ఆదేశాలిచ్చిందన్నారు. అధికారిక కార్యక్రమంలో భాగంగా మండల అధికారుల అనుమతితోనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలాంటి అక్రమణలు చేపట్టకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్న దైవ కార్యక్రమాలపై ఫిర్యాదులు చేయడం నీచమైన చర్య అని తెలిపారు. ఆరాధ్య దైవాన్ని కించపరిచే వాఖ్యలు చేస్తే సహించేది లేదని, కులాలు వేరైనా దేవుడు ఒక్కడే అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మండల అధ్యక్షుడు ఆంగోత్ రవి (ఠాగూర్) నాయక్, లంబాడీల ఐక్యవేదిక (లైవ్) మండల అధ్యక్షుడు బానోత్ కళ్యాణ్ నాయక్, బంజారా సంఘం, సేవాలాల్ కమిటీ నాయకులు బానోత్ రాములు నాయక్, భూక్య హర్యా నాయక్, బానోత్ శంకర్ నాయక్, ఇస్లావత్ రత్న నాయక్, తేజావత్ బాబురావు నాయక్, బానోత్ బాలాజీ నాయక్, వాంకుడోత్ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ బసవరావు



**ఘనంగా సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మౌలాలి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మూడు దశాబ్దాల కాలంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించిన ప్రొఫెసర్ వెంకట బసవరావు కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌గా నియామకం కావడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కాప్రా సర్కిల్ మీర్పేట్ హౌసింగ్ బోర్డు పరిధిలోని తిరుమల నగర్ లోని ఆయన నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రొఫెసర్ బసవరావును ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సారథ్యం వహించే ఉప్పల్ నియోజకవర్గం లో నివాసముండే ప్రొఫెసర్ బసవరావు రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్స లర్ బాధ్యతలు నిర్వహించడం తనకెంతో గర్వంగా ఉందన్నారు.మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లు జెర్రిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధిలో ప్రొఫెసర్ బసవరావు సూచనలు సలహాలతో ముందుకు వెళ్లే వారమని గుర్తు చేసుకున్నారు.తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు వైస్ ఛాన్స లర్ బసవరావును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కర్, తిరుమలానగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, అమర్, శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో తిరుగులేని శక్తిగా ఎదిగిన కాంగ్రెస్

**కాంగ్రెస్‌లో చేరిన నాయకులను కండువా కప్పి ఆహ్వానించిన కెఎల్ఆర్**



**మహేశ్వరం, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు మనుగడ లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం నుంచి భారీగా కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేఎల్ఆర్. సామాజిక న్యాయం సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాటిస్తుందన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని లక్ష్మారెడ్డి చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ తిరుగు లేని శక్తిగా మారిందని కిచ్చెన్న గుర్తు చేశారు. బీఆర్ఎస్, బీజేపీకి నాయకత్వ లేమి ఉందన్నారు. ఎవరొచ్చినా పార్టీలోకి ఆహ్వానిస్తామని కేఎల్ఆర్ తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని చేరికలు ఉంటాయని కిచ్చెన్న చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన వెంకటేష్, పవన్ సురేష్, హరీష్, పరమేశ్, మల్లేష్, యాదయ్య, శ్రీశైలం, రఘుపతి, రాజు ఇంద్రకంటి నరసింహ, రావుల సోమేష్, గండికోట శ్రీను, వెంకటేశ్, కొమురయ్య పాల్గొన్నారు.

## మెట్టుగూడలో సంత్ గాడ్గే జయంతి వేడుకలు



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మెట్టుగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సంత్ గాడ్గే బాబా 149వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శృల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, సంత్ గాడిగే బాబాకు పూలమాల వేసి నివాళు లర్పించారు. భరత్ గౌడ్ మాట్లాడుతూ మహారాష్ట్రలో పుట్టిన మట్టిలో మాణిక్యం సంతు సంత్ గాడ్గే బాబా అని స్వచ్ఛభారత్ సృష్టికర్త అయినటువంటి ఆ మహనీయునికి నివాళులు అర్పించడం సంతోషంగా ఉన్నది అని చెప్పారు. రాజేశ్వరి మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబాకు సరైన గౌరవం దక్కడం లేదు ప్రభుత్వాలు మారిన రజక కుటుంబంలో పుట్టినందుకు ఏమో ఈ ప్రభుత్వాలకి చిన్న చూపు. మహనీయునికి సేవలను గుర్తించి ప్రభుత్వాలు అధికారంగా నిర్వహించాలని ఈ మహనీయునికి భారతరత్న ఇవ్వాలని మహారాష్ట్రలో ఒక రజక కుటుంబాల్లో పుట్టిన సంత్ గాడ్గే బాబా వీధిలో చెత్తను అంత ఉడ్చి శుభ్రం చేసి పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మహారాష్ట్ర అతని పేరు మీద ఎన్నో విద్యాసంస్థలు ఏర్పాటు చేశారు. ముంబైలో లీలావతి హాస్పిటల్ రోగుల కోసం వచ్చిన వారు ఇబ్బంది పడకుండా వారి కోసం తన సొంత ఖర్చుతో షెడ్లను నిర్మించారు. జీవ హింస చేయరాదు అని ప్రజల్లో ఎంతో మార్పును తీసుకొచ్చారు. ఆ రోజుల్లో అంటరాని తనాన్ని నిర్మూలించారు. గాడ్గే బాబా ఊరు రా తిరుగుతూ చీపురుతో ఊరిలో చెత్తనంత ఒక దగ్గరికి చేర్చి ప్రతి ఊరిలో



తలపై టోపీ లాగా పెట్టుకున్న మట్టి చిప్పను ఆ ఊరి శుభ్రం చేసి తర్వాత వారి దగ్గరికి వెళ్లి అన్నమును సేకరించి అ టోపీ లాగా పెట్టుకున్న మట్టి చిప్పలోఅన్నము తినేవాడు అన్నం తిన్న తర్వాత ఆ మట్టి చెప్పును తలపై టోపీ లాగా ధరించేవాడు ఇలాంటి. మహనీయుని కలవడానికి మహారాష్ట్ర వచ్చినప్పుడు గాంధీ క్యూలో నిలబడి సంత్ గాడ్గే బాబాను కలసి పాదాభివందనం చేశారు. అంబేద్కర్ స్వయంగా తన గురువుగా స్వీకరించిన అభినయ బుద్ధుడు సంత్ గాడ్గే బాబా అని అనేక సందర్భాలలో ఆయన చెప్పారు. సంత్ గాడ్గే బాబా ఎన్నో పేద రోగుల కోసం ఎన్నో భవనాలను విద్యాసంస్థలను నిర్మించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం సిటీ ప్రెసిడెంట్ మహంకాళి జిల్లా అధ్యక్షులు శివాజీ, ప్రభు గుప్త, ఓబీసీ మోర్చా కో కన్వీనర్ సరోజ చందు, రజక మహిళలు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ కేంద్రంలో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసలిటేషన్ సెంటర్ ఈనెల 24 వరకు ఓటు వేయాలని సూచించారు. ఓటింగ్ పూర్తి ఐయ్యేంత వరకు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను డీఆర్డీఓ, నోడల్ ఆఫీసర్ శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చర్ డీడీ శ్రీనివాసరావు, యాదగిరి, ఇతర అధికారులు ఉన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. అధికారులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.

## వధూ వరులను ఆశీర్వదించిన ఫక్కిరా రెడ్డి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 23, (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సాయిబాబా ఆడిటోరియంలో నాయనపల్లె గ్రామానికి చెందిన నాగిరెడ్డి కుమారుడు వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా టిడిపి సీనియర్ నాయకుడు ఐ వి. పక్కిరారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. అనంతరం ఐవి పక్కిరారెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ లక్ష్మీరెడ్డి, వీఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ నాయుడు, ఇంకా తదితర నాయకులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**





**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా గాజులపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న నల్లమల్ల కొండల అంచున బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తన సొంత నిధులతో 28 లక్షల రూపాయలతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను నిర్మించారు. రోడ్ల భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి సోదరుడు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తన తల్లిదండ్రులు బిసి గురెడ్డి-బీసీ లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను నూతనంగా నిర్మించారు. నూతనంగా నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆదివారం ప్రారంభించారు. 544 డి జాతీయ రహదారి పక్కలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. ఈ జాతీయ రహదారిలో నిత్యం వేలాది వాహనాలు వెళుతుంటాయని వాహనంలో వెళుతున్న వారికి వారి దాహార్తిని తీర్చడమే తమ లక్ష్యం అని రానున్న వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.

## డాక్టర్ అభినయ్ ని అభినందించిన మంత్రి

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా అవుకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ అభినయ్ ప్రజలకు అనేక వైద్య సేవలను అందిస్తున్నారు. ఇటీవల రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అవుకు పట్టణంలో పర్యటించారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తన సొంత నిధులు 25 లక్షల రూపాయలతో అత్యాధునిక పరికరాలను ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది పనితీరును డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ అభినయ్ అందిస్తున్న సేవలను గుర్తించి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి డాక్టర్ అభినయ్ ని అభినందించారు.

## వైభవంగా బీరప్ప స్వామి బోనాలు




**నిజాంపేట్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా గంగాదేవిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి బీరప్ప స్వామి వారి లింగాలు చెరువులో వెలికి తీసి ఒగ్గు కళాకారులు డోలు చప్పుడు, సాంప్రదాయ నృత్యా లతో బియ్యం సుఖించి అంగరంగ వైభవంగా బీరప్ప స్వామి వారికి లగ్నన బోనాలు తీసి బీరప్ప స్వామికి హారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సురున నర్సింలు కాటసాయిలు ఫిరంగి శంకర్ కడల అశోక్ కడల కృష్ణ కడల ఆశయ్య కురుమ సంఘం అధ్యక్షులు గడ్డ మీది పోచయ్య పెద్దన్న గారి బీరుగొండ గడ్డమీది మల్లేష్ శంకర్ రాములు హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవం




**ఉప్పల్, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం వాగ్దేవి సంగీత విద్యాలయం గురువులు తాడేపల్లి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవం నిర్వహించారు. వీణ పై శ్రీ సుధాకర్, వేణువుపై దత్తాత్రేయులు, రామ్ మోహన్, మృదంగం జయకుమార ఆచార్య, కీబోర్డ్ కిరణ్ సహకరించారు. సంగీత కళాకారులూ సరితా పద్మ, హైమావతి, శృతి, జనార్దన్, శ్రీకర్, మౌక్తిక, శ్రీనివాస్, అన్నపూర్ణ, దాక్షాయణి, శృతి, శ్రావ్య, లక్ష్మి, అన్నపూర్ణ, అభిలాష్ మొదలైన వారు త్యాగరాజ కీర్తనలుతులసి దళములతో, నగుమోము, పంచరత్న కృతులు ఎందరో మహానుభావులు, జగదానంద కారక, సాధించెనే, దుడుకుగల, కనకన రుచిరా మొదలైన కృతులను ఆలపించారు.

## శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న ఈదమ్మ ఆలయం



**ఉప్పల్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్డు సర్వే కాలనీ గేట్ సమీపంలో గలఅతి పురాతమైన శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి, ఈదమ్మ తల్లి ఆలయం మహాశివరాత్రి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. 25 వసంతాలు పూర్తిచేసుకొన్న శుభ సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం ఈ నెల 26వ తేదీన మహా శివ రాత్రి మహోత్సవాలను వైభవంగా ని ర్వహించాలని నిర్వా హకులు విద్యుత్ దీపాలంకరణ మధ్య అవసరమైన ఏర్పా ట్లతో ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నారు. భక్తుల కొంగు బంగారమై, సకల కోర్కెలు తీర్చే దేవాది దేవుడైన శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరుల స్వామి వారి అనుగ్రహం కోసం సమస్త పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ ప్రతినిధులు సూచించారు. నాలుగు రోజులు పాటు జరిగే మహాశివరాత్రి మహో త్సవాలలో భగవత్ భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ముక్కోటి దేవతల సంపూర్ణ ఆశీస్సులు పొందగలరని కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఉత్సవ నిర్వాహకులు మేకల దయాసాగర్ రెడ్డి కోరారు.

## నుతన దంపతులను ఆశీర్వదించిన మైనారిటీ నేతలు



**కారేపల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** కారేపల్లి గ్రామం చెందిన ముస్లిం బజార్ చెందిన షేక్ జానీ టీవీలో లేటు కుమారుడు షేక్ ఖాదీర్ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో నూతన దంపతులను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు నజీర్ పటేల్ మోసిన్ యాకూబ్ నసీద్ అహ్మద్ ఎండి కలియుల్లా ఖాన్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవం




ఆర్ఎన్ రెడ్డి నగర్‌లో నిర్వహించిన రిథం 2025

**బాలాపూర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆర్ఎన్ రెడ్డి నగర్లో ఉన్న శ్రీవిద్యా వాణి హై స్కూల్ లో సంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప ఆధ్వర్యంలో రిథం 2025 పేరిట వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్యఅతిథిగా ప్రముఖ కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ రాధాకృష్ణ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ప్రతి విషయాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తూ తాము నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం యువత మొబైల్ ఫోన్ కు అలవాటు పడి సమయం వృధా చేసుకుంటున్నారని, తలిదండ్రులు పిల్లలను మొబైల్ ఫోన్ కు దూరం ఉంచాలని సూచించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ లార్డ్స్ విద్యాసంస్థ 20 సంవత్సరాలు తమ ముందే కొనసాగుతూ ఎంతోమంది విద్యార్థులకు చదువు నేర్పుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి లార్డ్స్ ఓ మెట్టుగా ఏర్పడిందని అన్నారు. చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్ది, వారికున్న ప్రతిభ ఆధారంగా ఆయా రంగాలలో సఫలీకృతం కావడానికి భగవంతుడు అవకాశం కల్పించారన్నారు. వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లార్డ్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించే విషయాల్లో ముందు ఉంటామని



తెలిపారు. స్కూల్స్ డైరెక్టర్స్ శ్రీలత మాట్లాడుతూ విద్య అనేది నిరంతరమైె ప్రక్రియ అని, తమ సంస్థల ఉపాధ్యాయులు నిత్య విద్యార్థుల్లా కష్టపడుతూ విద్యార్థులతో మమేకమై విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో సఫలీకృతులు అవుతూ ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, ఉయ్యాల నవీన్ కుమార్ గౌడ్, దోమలపల్లి రాజ్ కుమార్, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ సతీష్ కుమార్, ఆర్ఎన్ రెడ్డి నగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ కిషన్ రావు, ఇంచార్జ్ చంద్రకళ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ కొమురవెల్లి జాతరలో పోలీసు బందోబస్తు

**కొమరవెల్లి, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** ఆరవ ఆదివారం సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను పార్కింగ్ ప్రదేశాలను శీఘ్ర దర్శనం వీఐపీ దర్శనం సాధారణ దర్శన ప్రదేశాలను టెంపుల్ ఆవరణను పరిశీలించారు. అధికారులకు సిబ్బందికి, కమ్యూనికేషన్స్ సెట్ ద్వారా బందోబస్తు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేస్తున్నారు. బోయిని కార్తీక్ (9) సంవత్సరాల అబ్బాయి తప్పిపోగా పబ్లిక్ అడ్రస్ ఇన్ సిస్టం ద్వారా అనౌన్స్ చేసి అబ్బాయి తల్లిదండ్రులు రాగానే అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ ఆరవ ఆదివారం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం 175 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల ద్వారా కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో



నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ప్రశాంతంగా దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. లేదంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఎస్ఐ రాజు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### శివాజీ శంబాజీల జీవిత చరిత్ర నుండి

# యువత స్ఫూర్తి పొందాలి

**మేడిపల్లి ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్)** ఛత్రపతి శివాజీ శంబాజీ మహారాజ్ లు హైందవ సామ్రాజ్యం కోసం, మాతృదేశం కోసం వీరోచితంగా పోరాడి దేశానికి, ధర్మానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులు అలాంటి మహనీయుల జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆర్కే యువభారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ తెలిపారు. పీర్జాదిగూడ నుండి సుమారు 250 మంది తో రాము యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బయలుదేరి ఉప్పల్‌లోని ఏషియన్ థియేటర్లో చావా మూవీని తిలకించారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ,శంబాజి మహారాజ్ లాంటి మహనీయుల చరిత్రను నేటి యువతరం తెలుసుకొని వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన వారు కొన్నేళ్లుగా కుట్రపూరితంగా వక్రీకరణకు గురైె దేశ ధర్మ ద్రోహుల చరిత్రలను తెలుసుకుంటున్నారు. కాబట్టి ఇప్పటికైనా యువతరం మేల్కొని చత్రపతి శివాజీ శంబాజి మహారాజుల చరిత్రలను పూర్తిగా తెలుసుకొని వారు చూపించిన పోరాటాలను, ధర్మనిష్టలను కలిగి దేశాన్ని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఎంతైనా ఉంది అన్నారు. చావా లాంటి




సినిమాలు భవిష్యత్తులో మరిన్ని రావాలని కోరుకుంటూ నిజాన్ని నిర్భయంగా తెలిపిన చావా సినిమా డైరెక్టర్, హీరో, హీరోయిన్లకు, నటీనటులకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గీత, నిర్వాహకులు శ్రీనివాస్ స్వామి, మహేష్, వివిధ కాలనీలో ప్రజలు, బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారు పవన్ రెడ్డి, పిఎంసి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

### పేద బాలికలకు ఉచిత విద్య

# టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ లక్ష్యం

**ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ చీఫ్ ప్యాట్రన్ మణికొండ వేదకుమార్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** లాభాపేక్ష లేకుండా నిరుపేద బాలికలకు విద్యను అందించడమే టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ లక్ష్యం అని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ చీఫ్ ప్యాట్రన్ మణికొండ వేదకుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ లో నిర్వహించిన ఎడ్యుకేషన్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేదకుమార్ పాల్గొని మాట్లాడుతూ బాలికలు ఎప్పుడూ ఆత్మ న్యూనత చెందకూడదని వారి సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. గౌరవ అతిథి బ్రిగేడియర్ ఇందర్ సేథీ మాట్లాడుతూ టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని అమ్మాయిలు తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని కోరారు. విద్యలో ఆర్థిక సహాయం అవసరమైన నిరుపేద బాలికలు సంఘటితం చేయడంలో కీలక పాత్ర పోషించిన మణికొండ సురేష్ కుమార్ సేవలు ప్రశంసనీయం




అన్నారు. ఈ కార్యక్రమంలో సందెబోయిన అభిషేక్ యాదవ్, సర్ఫరాజ్, నందు, చంద్రేష్, సాయిచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త పాడె మోసిన ఎమ్మెల్యే కాలేరు



**అంబర్‌పేట్, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త గోల్నాక శ్యామ్ అంత్యక్రియలు ఆదివారం కాచిగూడ లోని అంబర్ పేట హిందూ స్మశాన వాటికలో జరిగాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్యామ్ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. శ్యామ్ మృతదేహాన్ని గోల్నాక నుండి భారీ ఊరేగింపుగా స్మశాన వాటికకు తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియలు అంబర్ పేట శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ పాల్గొని స్వయంగా పాడే మోశారు. అంత్యక్రియలు కాంగ్రెస్ నాయకులు గరిగంటి రమేష్, భగవాన్, రాజు గౌడ్, బిజెపి నాయకులు కేజే బాబు, నందు, బిఆర్ఎస్ నాయకులు ఆర్కే బాబు, భూపతి లక్ష్మణ్, రెడపాక రాము, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులతో గృహిణి ఆత్మహత్య



**ఉప్పల్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** వరకట్నపు వేధించు వేధింపులకు భరించలేక ఓ గృహిణి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం సూర్యాపేట జిల్లాకు పొలిమెల్ల గ్రామానికి చెందిన మనీషా గౌడ్(24), సూర్యాపేట జిల్లా వెంపటి గ్రామానికి చెందిన సంపత్ ముదిరాజ్ సంవత్సరం క్రితం ఉప్పల్ లోని ఆర్య సమాజ్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం రామంతపూర్‌లో నివాసం ఉంటున్నారు. భర్త సంపత్ నిలోఫర్ హాస్పిటల్‌లో టెక్నీషియన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. వివాహం జరిగిన కొద్ది రోజుల నుండి పుట్టింటి నుంచి వరకట్నం తేవాలని మనిషా గౌడ్ ను సంపత్ వేధిస్తూ వస్తున్నాడు. అంతటితో ఆగకుండా దగ్గరి బంధువైన భాష బోయిన మున్నితతో సైతం వరకట్నం తేవాలని పలుమార్లు వేధించారు. వరకట్నం తేవాలని వేధిస్తున్నారని మనిషా తల్లిదండ్రులకు తెలిపింది. పుట్టింటికి రావాలని తల్లిదండ్రులు పేర్కొన్నప్పటికిని ప్రేమ వివాహం చేసుకోవడం వల్ల తాను పోయిందని పోలీసులు చెప్పారు. వేధింపులు భరించలేక మనీషా శనివారం రాత్రి ఉంటున్న నివాసంలోనే సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంప త్ మున్నితపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా విద్యారణ్యం వార్షికోత్సవ వేడుకలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** విద్యారణ్యం ఏడో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు విద్యారణ్యం వ్యవస్థాపకులు మాడుగుల శశిభూషణ సోమయాజి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సంప్రదాయ గురుకుల వ్యవస్థను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన వైదిక కేంద్రం విద్యారణ్యం అని అన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సత్య జ్ఞాన్ మహాదేవ దేశిక పరమాచార్య స్వామి, పద్మభూషణ్ కెఐ.వరప్రసాద్ రెడ్డి, అనంతలక్ష్మి, అనంత పద్మనాభరావు, డా.ఎం.విద్యాసాగర్, ఎల్.వి.సుబ్రహ్మణ్యం, స్వామి సత్యవ్రతానంద సరస్వతి, జమ్మలమడక సూర్యనారాయణ, శ్రీనివాస్, వంశీకృష్ణ, సలక్షణ గణపతి, కృష్ణ యజుర్వేదం, కెఇ.స్థలసాయి, వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతీ ఏటా నిర్వహించే క్రికెట్, చెస్ టోర్నమెంట్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసినట్లు తెలిపారు.

## ఫలితాల ఆధారిత అభ్యసనకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాపకుడు డా.జయప్రకాష్ నారయణ్**




**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఫలితాల ఆధారిత అభ్యసనకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాపకుడు డా.జయప్రకాష్ నారయణ్ పిలుపునిచ్చారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టీడీఎఫ్) సహకారంతో సీఐఐ తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ యూత్ ఎంపవర్‌మెంట్ ద్వారా 2050 నాటికి తెలంగాణ అభివృద్ధి అనే థీమ్ తో 'ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి అనే అంశంపై ఆదివారం నిర్వహించిన సదస్సులో సీఐఐ తెలంగాణ చైర్మన్ సాయి డి.ప్రసాద్ ప్రసంగిస్తూ తెలంగాణ ఎంఎస్ఎమ్ఇ పాలసీకి సిఫార్సులను రూపొందించడంలో ఇండియన్ ఉమెన్ నెట్ వర్క్ తెలంగాణ చేస్తున్న కృషిని ప్రశంసించారు. పని ప్రాంతంలో లింగ సమానత్వం సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐఐ సదరన్ రీజియన్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, టీడీఎఫ్-యఎస్ఏ ట్రస్టీ మాజీ చైర్మన్ డాక్టర్ జి.గోపాల్ రెడ్డి, కావేరి విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ వి.ప్రవీణ్ రావు, మారుతి సుజుకి లిమిటెడ్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు సివి.రామన్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సీఐఐ తెలంగాణ వైస్ చైర్మన్ ఆర్ఎస్ రెడ్డిలు హాజరై ప్రసంగించారు. 200 మందికి పైగా పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

## గోవింద్ నగర్‌లో కబ్జాకు గురవుతున్న స్మశాన స్థలం



**అంబర్‌పేట, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ గోవింద్ నగర్ ను ఆనుకొని ఉన్న హిందూ స్మశాన వాటికకు రక్షణ గోడను ఏర్పాటు చేయక పోవడంతో, స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురవుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి స్మశాన వాటికలో అంబర్ పేట గ్రామానికి చెందిన గౌడ, ఇతర కులస్తులకు చెందిన సమాధులు ఉన్నాయి. కాలక్రమమైన స్మశాన వాటికను ఆనుకుని గోవింద్ నగర్ బస్తీ వెలసింది. ప్రస్తుతం ఈ స్మశాన వాటిక స్థలాన్ని రక్షించేందుకు ప్రహరీ గోడను నిర్మించలేదు. దీనిని ఆసరాగా చేసుకుని స్మశాన వాటికను ఆనుకుని భవనాలను నిర్మించుకున్న కొంత మంది యజమానుల కన్ను స్మశాన వాటిక స్థలం పై పడింది. ఈ క్రమంలో సదరు యజమానులు స్మశాన వాటిక స్థలంలోకి జరిగి భవనాలను నిర్మిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మరికొందరు స్మశాన వాటిక వైపు నిబంధనలకు విరుద్ధంగా గేట్లు, ఇంటి కిటికీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. కొద్ది నెలల క్రితం కొందరు ఈ స్మశాన వాటిక స్థలం తమకు చెందినదంటూ చదును చేసే ప్రయత్నం చేయగా, స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి అంబర్ పేట తహసిల్దార్ బిక్షపతి కబ్జాను అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంత జరిగిన మరి కొంతమంది ఈ స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేయాలని శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ, జిహెచ్ఎంసి శాఖల ఉన్నతాధికారులు స్పందించి గోవింద్ నగర్ లో హిందూ స్మశాన వాటిక స్థలాన్ని పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మహా కుంభమేళాలో ది సింగారం శివ స్వాములు



**నారాయణపేట, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఉత్తరప్రదేశ్, ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో ఆదివారం త్రివేణి సంగమంలో స్నానమచరించిన సింగారం శివస్వాములు. నారాయణపేట మండలం, సింగారం గ్రామానికి చెందిన 21 మంది శివస్వాములు ఈనెల 17 వ తేదీన సోమవారం శివాలయం నుంచి శివస్వాములు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి తరలివెళ్లారు. అటు నుంచి వారణాసి కాశీ విశ్వేశ్వరుని, అయోధ్య బాలరాముడి పుణ్యక్షేత్రాలు దర్శించి 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో ఆదివారం త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు అచరించారు. వెళ్లినవారిలో గురుస్వాములు హన్మంతు, మొగులప్ప, బస్వరాజు, అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కనకరాయిని గుట్టలో వ్యక్తి ఆత్మహత్య



**మద్దూర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని రెనివట్ల గ్రామానికి చెందిన సిరిగని రాములు (50) సంవత్సరాలు కనిపించకుండా పోవడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆదివారం పెదిరిపాడు గ్రామ శివారులోని కనకరాయిని గుట్ట (సర్వే నంబర్ 174)లో ఒక మామిడి చెట్టుకు లుంగీతో ఉరి వేసుకుని చనిపోయి ఉండగా చుట్టూ పక్కల పొలం వాళ్ళు సమాచారం ఇవ్వగా ఖాజీపూర్ కు చెందిన చంద్రప్ప(మృతుని బావ), ఫిర్యాదురాలు నరసమ్మని తీసుకొని వెళ్లి చూడగా చనిపోయిన మృతదేహం తన భర్త సిరుగని రాములు అని గుర్తించారు. శవము కుళ్ళిపోయిన స్థితిలో ఉండి దుర్వాసన వస్తుందని పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక పొందిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## ఆత్మ రక్షణకు కరాటే ఆయుధం

### కరాటే బ్రోచర్ ను ఆవిష్కరించిన అమరేందర్ రెడ్డి




**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** ఆత్మ రక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి ఎలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధి కొత్తపేటలోని కంబ్యాట్ స్కూల్ ఆఫ్ మ్యార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కరాటేలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసా పత్రములు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో శారీరిక మానసిక సమతుల్యతకు, సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు అహ్మద్ బామ్, కరాటే కోచ్ లు, ఓమర్ బిన్ , హఫీజ్ ఐజాజ్ అహ్మద్, హలీం జగదీష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో... అనంతాళ్వారు 971వ అవతారోత్సవం





**తిరుమల, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** శ్రీవైష్ణవ భక్తాగ్రేసరుడు, ఆళ్వారులలో ప్రముఖుడైన శ్రీ అనంతాళ్వారు 971వ అవతారోత్సవం తిరుమలలోని అనంతాళ్వార్‌తోటలో (పురశైవారితోట) ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా అనంతళ్వారు వంశీకులు నాలాయిర దివ్యప్రబంధ గోష్ఠిగానం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ద్వారా 108 వైష్ణవ దివ్యదేశాల నుండి ప్రముఖులను ఆహ్వానించి తమ ఉపన్యాసాల ద్వార అనంతాళ్వార్ వైభవాన్ని అత్యంత అద్భుతంగా తెలియజేస్తున్నారన్నారు. అనంతాళ్వారు వంశీకులు గత కొన్ని దశాబ్దాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడం ముదావహమన్నారు.

అనంతరం తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ అనంతాళ్వార్ శ్రీ రామానుజా చార్యుల వారికి ప్రథమ శిష్యుడిగా చేరి శ్రీవేంకటేశ్వరస్వామికి పుష్పకైంకర్యం కోసం తిరుమలకు విచ్చేశారన్నారు. ఆ కాలంలో ఆయన తిరుమలకు వచ్చి శ్రీవారి పుష్కరిణీ తవ్వి పుష్ప కైంకర్యం ప్రారంభించారన్నారు. అందుకే తిరుమలకు పుష్ప మఠం అని తిరుమలకు పేరు వచ్చిందని అనంతాళ్వార్ జీవిత వైశిష్ట్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా వేంకటాచల ఇతిహాసమాల, రామానుజులవారి తిరుమల యాత్ర, స్వామి పుష్కరిణి వైభవం, శ్రీ రామాయణ కాలక్షేపం, తిరుమలనంబి %-% తన్నీరముదు ఉత్సవం, మూలవర్ల తిరుమంజనం %-% తిరునామం, తిరుమలలో రామానుజ సన్నిధి ప్రతిష్ట, సహస్ర నామార్చన వైభవం, తిరుమలలో జీయర్ మఠం స్థాపన, శ్రీవారి సుప్రభాతం-ఏకాంత సేవ, తిరుమలలో దివ్యప్రబంధ క్రమం, తిరుమలలో పుణ్య తీర్థాలు తదితర అంశాలపై వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పండితులు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనంద తీర్థాచార్యులు, అనంతాళ్వార్ వంశస్తులు వేంకట కృష్ణ స్వామి, భరద్వాజస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం వివక్షపై ప్రశ్నించలేని కాంగ్రెస్ బిజెపి నేతలు



ముస్తాబాద్ బిఆర్ఎస్ నాయకులు

**ముస్తాబాద్ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి తెలంగాణ ప్రాంతమంతా సస్యశ్యామలం చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. అలాగే ఐటీ రంగంలో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మాజీ మంత్రి, సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ ల పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని అందుకు తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.

మొన్నటి కేంద్ర బడ్జెట్లో బండి సంజయ్, కేబినెట్ మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి చిల్లి గవ్వ తీసుకొచ్చే ప్రయత్నం చేయలేదు కానీ జాతీయస్థాయిలో వారి పదవులపై ఉన్న ప్రేమ ఈ ప్రాంతం అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. ప్రజలు గెలిపిస్తే కేంద్రంలో కొట్లాడి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీని గానీ నాయకత్వంపై గాని మాట్లాడే నైతిక హక్కు లేదనన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కూడా కేంద్ర ప్రభుత్వంపై కనీసం తెలంగాణ గళాన్నిగాని రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్నటువంటి వివక్షపై గాని నోరు మేదపడం లేదని,రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని వెల్లడించారు. నియోజకవర్గంలో భూగర్భ జలాలు తగ్గి, రైతులు సాగునీరు కొరకు అలుమటిస్తూ రైతన్నలు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ఎండిపోతున్న పొలాలలో నిరసనలు తెలియజేసినా కాంగ్రెస్ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు మానేసి మల్లన్న సాగర్ కు పోయి అవసరానికి తగ్గట్టుగా నీళ్లు తీసుకొచ్చి చెరువులు,కుంటలు నింపి పంటలు ఎండిపోకుండా కాపాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.సర్వర్ పాషా, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి నాయకులు తాళ్ల రాజు, అన్వర్, కంచం నర్సింలు, దోరగోళ్ల బాలయ్య, బండి ఎల్లం, ఎండి.జహంగీర్, పల్లె సత్యం గౌడ్, వెంకటేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి భవన్ లో ఉచిత వైద్య శిబిరం



తిరుపతి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): మానవత స్వచ్ఛంద సేవా సంస్థ,రెడ్డి భవన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కరకంబాడి రోడ్డు మార్గంలోని రెడ్డి భవనంలో ఆదివారం జరిగిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. మానవత సంస్థ సెంట్రల్ కమిటీ డైరెక్టర్ ఎన్.వి.కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన నెలవారి సమావేశంలో నూతన అంబులెన్స్ సిద్ధం చేసి విరివిగా సేవలు అందించేందుకు తాము సిద్ధమని పలువురు మానవతామూర్తులు, ప్రముఖ వైద్యులు పేర్కొన్నారు. కో చైర్మన్ రాళ్లపల్లి మాధవయ్య నాయుడు మాట్లాడుతూ అంబులెన్స్ ఏర్పాటుకు లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. మానవత సేవలు విస్తృతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. అధ్యక్షులు ఎంవి రమణ కార్యదర్శి సుకుమార్ రాజు మాట్లాడుతూ అవగాహన సదస్సులు నిర్వహించి సేవలను క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రెడ్డి భవనం కన్వీనర్ ఆచార్య చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలను కోలా ముని దామోదరం వివరించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి గుండె సంబంధిత వ్యాధులకు ఉచితంగా చికిత్సలు అందించగా డాక్టర్ నవీన్ రెడ్డి జనరల్ సర్జన్, డాక్టర్ కృష్ణజా, డాక్టర్ పల్లవిలు మహిళ సంబంధిత వ్యాధులకు, డాక్టర్ హరి కుమార్ దంత సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 100 మంది పైగా ఉచితంగా వైద్య సేవలు పొందారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రమణయ్య, మల్లికార్జున రెడ్డి, లోకేష్,భాగ్యమ్మ, సుధాకర్, డాక్టర్ ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం






**తిరుపతి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణలో ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ ఎప్పుడు ముందుంటుందని హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రెస్ క్లబ్ సభ్యులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆస్టర్ నారాయణాద్రి వారిచే మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 224 మంది జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా తినకముందు షుగర్,తిన్న తర్వాత షుగర్, థైరాయిడ్,కొలస్ట్రాలు, ఈసీజీ,పిఎఫ్టి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు అనుక్షణం వార్తల సేకరణలో విలీనమై ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకుని జర్నలిస్టు మిత్రులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ టైంకి తినాలని, తగినంత నిద్ర తప్పక కలిగి ఉండాలని సూచించారు. డాక్టర్ సుమంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో నడక తప్పక అలవర్చుకోవాలన్నారు. నడక వలన గుండె పోటుతో పాటు షుగర్, బిపి లాంటి దీర్ఘకాలిక వ్యాధులను కూడా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. అంతేకాక మంచి పౌష్టిక ఆహారం కోవాలని,అందులో ఆకుకూరలు ఎక్కువగా ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. అనంతరం డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రిలో జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారువారి ఆరోగ్య రక్షణలో భాగంగా ప్రెస్ క్లబ్ అడిగిన వెంటనే మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, ముందు ముందు మరింత గొప్పగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమ ఆసుపత్రిలో రాయలసీమలో ఎక్కడా లేనివిధంగా ఎంతో అదునాతన టెక్నాలజీతో వైద్య సదుపాయాలను తీసుకురావడం జరిగిందన్నారు. మొన్నటికి మొన్న 18 నెలల్లో 100 శాతం విజయవంతంగా 500 గుండె బైపాస్ సర్జరీలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో ఎక్కువ శాతం శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా నిర్వహించామని చెప్పడానికి ఆనందిస్తున్నామన్నారు.

పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ రెడ్డి, పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రీతమ్, గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిష, జనరల్ మెడిసిన్ డాక్టర్ సాయిరాం తేజ,అసిస్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కార్తీక్,అసిస్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మధు, ఫిజియోతెరపిస్ట్ డాక్టర్ యశోద్, ఆస్టల్ వాలంటీర్ హెడ్ ఆనంద్, ఆస్టర్ వాలంటరీ ఎగ్జిక్యూటివ్ మౌళి,పవన్,బ్రాండింగ్ రమేష్,నర్సింగ్ సిబ్బంది,ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ విజయ్,మాధవ్, ఈసీ మెంబర్లు పరంధామ, సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

### సచివాలయాల్లో ఆన్ లైన్ ద్వారా అర్జీలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు : జిల్లా కలెక్టర్ పీ. ప్రశాంతి



**కోరుకొండ, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఎన్నికల ప్రవర్తనా నియమావళి మధ్య పి జి ఆర్ ఎస్ సెషన్‌లకు సంబంధించిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరగదని, ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న జిల్లాల కోసం ఎన్నికల కమిషన్ సూచనలు చెయ్యడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 24 సోమవారం పీజీఆర్ఎస్ రద్దు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. సోమవారం ఫిబ్రవరి 24 వ తేదీ పిజిఆర్ఎస్ నిర్వహించడం లేదని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను మీకోసం పోర్టల్ నందు మీ సమీపంలో ఉన్న గ్రామ వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ ద్వారా అర్జీలను నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 27 వ తేదీన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం కోసం ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో సోమవారం పి జి ఆర్ ఎస్ సెషన్‌లు రద్దు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు (మార్చి 8 వ తేదీ వరకు) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు అమలులో ఉంటుంది.

## తిరుపతి ప్రెస్ క్లబ్ డైరీని ఆవిష్కరించిన చంద్రబాబు



తిరుపతి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): తిరుపతి ప్రెస్ క్లబ్ డైరీ-2025ను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ మేరకు ఆదివారం తిరుపతి సమీపంలోని ప్రైవేట్ కల్యాణ మండపంలో పెళ్ళి వేడుకలకు హాజరైన ఆయన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురళి, బాలచంద్రలతో కలిసి డైరీని ఆవిష్కరించారు. అనంతరం తొలి డైరీ ని సీఎంకు అందజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని, అలానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకు సంబంధించిన వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలిగిరి మురళీమోహన్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ లావణ్య కుమార్, కార్తీక్, రవి వర్మ, రాజు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘనంగా 160వ జ్ఞాన మాల



**కీసర, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 160వ వారం జ్ఞానమల కార్యక్రమం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమ్ము సుదర్శన్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను ప్రపంచం దేశాలు గుర్తిస్తునాయని మనం ఇంక లోతుగా అంబేద్కర్ ని అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. ప్రపంచం మేధావి అని గుర్తిపు వస్తుందని, మనం అంబేద్కర్ వారసత్వాన్ని పునికి పుచ్చుకోవాలని, మరింత అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ మొరుగు మత్యాలు, రెడ్డబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, మాజీ వార్డ్ సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్, కీసర గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సుమన్, బన్నీ, పండుగ రాజలింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు



**తిరుపతి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** తిరుపతి పట్టణం సమీపంలో తూకివాకం వద్ద ఆర్ పి ఆర్ కళ్యాణ మండపం నందు ఆదివారం జరిగిన తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ఆహ్వానితులై పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహానికి వచ్చిన ముఖ్యమంత్రిని నరసింహ యాదవ్ దంపతులు ప్రత్యేకంగా ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని బహిరంగంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అవకాశం కల్పించాలని తెలిపారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు, ఎన్టీఆర్ భరోసా తదితర పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పథకాల విషయంలో ప్రజలు అపోహాలకు గురికాకుండా ఉండేటట్లు చూడాలని స్థానిక నాయకులను ఆదేశించారని తెలిపారు.

## నేటి నుండి స్పటిక లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మోత్సవాలకు హాజరు కానున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**ఘట్‌కేసర్, ఫిబ్రవరి, 23 (నిఘా న్యూస్):** నేడు పోచారం కు మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రానున్నట్లు పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ స్పటిక లింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్పటిక లింగేశ్వర స్వామిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందగలరని శేఖర్ ముదిరాజ్ కోరారు.

## సిఎస్ఆర్ ఫండ్స్‌తో పార్కుల అభివృద్ధి



**హబ్సిగూడ, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** సిఎస్ఆర్ ఫండ్స్‌తో పార్క్ ల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతోందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం హబ్సిగూడ వీర రాజ రెడ్డి పార్క్‌లో చిల్డ్రన్ పార్క్‌లో మరిన్ని సదుపాయాలు ఆట వస్తులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ కార్పొరేటర్ చేతన, ఎల్‌వి రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ ఆర్ వి శంకర్, అడిషనల్ కమిషనర్ జి హెచ్ ఎం సి రఘు ప్రసాద్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి.వి. చారి, మాజీ ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి, నాయకులు నవీన్, బీజే పి నాయకులు ఎల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట ప్రెస్ క్లబ్ సర్వ సభ్య సమావేశం



**దమ్మపేట, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** దమ్మపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తోట మల్లేశ్వరరావు అధ్యక్షతన సమావేశం ఆదివారం నిర్వహించారు, ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి మాట్లాడుతూ నిజాయితీగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా సేవా దృక్పథం తో పని చేసే జర్నలిస్టులకు మంచి పేరు సమాజమే ఇచ్చి, ఉన్నత స్థాయికి చేరేలా జర్నలిస్టు పనితీరే చేస్తది అన్నారు. ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, ప్రమాద భీమా కల్పించాలి అని, రిటైర్డు సీనియర్ జర్నలిస్టులకు నెలవారీ జీతాలు ఇవ్వాలని, జర్నలిస్టుల సమస్యలను గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని దమ్మపేట ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిట్టల రాంబాబు, అడపా లచ్చయ్య దొర, రావు శ్రీధర్, అక్కం సత్యనారాయణ, గట్ల శ్రీనివాసరావు, కౌవులూరి వినోద్, కారుమూరి సతీష్, రావు రవి శంకర్, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రొయ్యల బాబురావు, తాళ్ళూరి ప్రవీణ్, పొనుగుపాటి వెంకటేశ్వరరావు, గాజుబోయిన శ్రీనివాసరావు, దొడ్డా వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**మధిర, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** ఖమ్మం,నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి గెలవడం ఖాయమన్నారు బిజెపి నేతలు. ఆదివారం మధిర పట్టణంలో సర్వోత్తమ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బిజెపి నేతల బృందం ఉపాధ్యాయుని కలిసి బీజేపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నేతల మాట్లాడుతూ,317 జీవోను సవరిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత ప్రభుత్వం ఉద్యోగులను నిండా ఉంచారని అన్నారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నా ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 317 జీవో కోసం కొట్లాడిన పార్టీ బీజేపీ అని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీపీయూఎస్ మద్దతుతో బరిలో ఉన్న పులి సర్వోత్తమ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు,బిజెపి పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్,పాపట్ల రమేష్, బిజెపి జిల్లా కార్యదర్శి సభ్యులు కుంచం కృష్ణారావు,గడ్డం శ్రీహరి,మాన్ కి బాత్ కన్వీనర్ మర్సకట్ల స్వర్ణాకర్,పగడాల నాగేంద్రబాబు,బియ్యవరపు రామకృష్ణ, దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్దే సీఎం చంద్రబాబు లక్ష్యం

- రాష్ట్ర టిడిపి నేత డాలర్ దివాకర్ రెడ్డి
- యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించు కోవాలి
- అటహాసంగా ముగిసిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ క్రీడలు



**చంద్రగిరి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి, క్రీడల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్ దివాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం చంద్రగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలురు) క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి 12వ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పోటీలు అటహాసంగా ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాలర్ దివాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరూ విద్యతోపాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించు కోవాలని కోరారు. చంద్రగిరిలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించడం ఆనంద దాయకమన్నారు. క్రీడాకారులు పోటీలలో జయప జయాలను సమానంగా చూడాలన్నారు. క్రీడలతోని మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడా కోట రిజర్వేషన్ శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. అనంతరం విజేతలకు ట్రోఫీ కప్‌లను, బహుమతులను అందజేసి అభినందించారు. ఈ ముగింపు కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర క్యాన్సర్ కేర్ ఇన్స్టిట్యూట్ డాక్టర్ పి ప్రశాంత్, ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెటర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్ డి ప్రసాద్, చైర్మన్ పడగల సురేష్, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రవి, టిడిపి మహిళా నాయకురాలు లంకెల్ల లలిత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా పోటీలలో విజేతలు ప్రకాశం, కడప జిల్లా జట్లు

ఈ రాష్ట్రస్థాయి పోటీలలో వివిధ జిల్లాల నుంచి మహిళలు 8 జట్లు, పురుషులు 16 జట్లు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలలో వివిధ జిల్లాల జట్టుల మధ్య పోటీ హెూరాహెూరీగా సాగింది. ఈ పోటీలలో పురుషుల విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు మొదటి , అనకాపల్లి జట్టుకు రెండవ కడప జట్టుకు మూడో స్థానాల్లో విజేతగా నిలిచాయి. మహిళల విభాగంలో కడప జిల్లా,మొదటి, నెల్లూరు జిల్లా రెండవ, అనకాపల్లి, తిరుపతి జట్లు మూడవ స్థానాలలో నిలచాయని ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెటర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్ డి ప్రసాద్, చైర్మన్ పడగల సురేష్ తెలిపారు.

## మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఏర్పాట్లు





**దమ్మపేట, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం, ముష్టిబండ గ్రామా శివారులో నెలకొన్న దుర్గా మల్లేశ్వర స్వామి గట్టు నందు మహాశివరాత్రి సందర్భంగా త్రయాహ్నిక దీక్ష నిర్వహిస్తున్నామని, సోమవారం ఏకాదశి రోజున విగ్నేశ్వర పూజ, స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి పంచామృత అభిషేకం, రుద్రహెూమం, గణపతి హెూమం, రాత్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి భజన బృందంచే భజన కార్యక్రమం ఉంటుంది. మంగళవారం ద్వాదశి రోజున అమ్మవారికి లక్ష కుంకుమార్చన, చండీ హెూమం, నీరాజన మంత్ర పుష్పములతో పూజ, రాత్రి సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించబడుతుంది అని, బుధవారం త్రయోదశి మహాశివరాత్రి పండుగ సందర్భంగా దేవాలయంలో ఉన్న కోనేరు వద్ద మహా కుంభమేళ పవిత్ర జలంతో స్నానాల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం తెల్లవారుజామున రెండు గంటల నుండి 11 గంటల వరకు రుద్రాభిషేక కార్యక్రమాలు జరుపబడును. లోక కళ్యాణార్థం గో–కల్యాణం జరుపబడును అని, తదుపరి నవగ్రహ హెూమాలు పూర్ణాహుతి, సాయంత్రం 6 గంటల నుండి కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శివపార్వతుల శాంతి కళ్యాణ మహెూత్సవం, రాత్రి 11 గంటల నుండి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి మూలవిరాట్ కి అన్నాభిషేకం. ఈ కార్యక్రమాలన్నీ ద్రాక్షారామం వేద పండితులు బ్రహ్మశ్రీ మైలవరపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో జరుపబడును అని, గురువారం ఉదయం 11 గంటల నుండి స్వామివారి మహా అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరం పిల్లలకు, పెద్దలకు ఆహ్లాదం కోసం కొలంబస్, నెట్ జంపింగ్ వంటివి కూడా ఏర్పాటు చేశామని ధర్మకర్తలు సాగిరాజు రాంబాబు రాజు, వేముల బాబు, పాలేటి చంద్రశేఖర్, రావు రాంబాబు, ఆలయ చైర్మన్ రావు గంగాధరరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్త బృందం తెలియజేశారు.

## స్పోర్ట్స్ మీట్ 2కే 25ని ప్రారంభించిన ముల్లి పావని



**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న స్పోర్ట్స్ మీట్ 2కే 25 ని ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ముల్లి పావని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని ఎస్సీ డిడి హాస్టల్ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడ పొట్టిలలో పాల్గొనాలని సూచించారు. ఘట్కేసర్ పరిధిలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులు నిర్వహించిన ఈ పోటిలల్లో విద్యార్థులు రాని గెలుపొందాలని ఆమె కోరారు. ఈ క్రీడలవల్ల విద్యార్థులకు ఆరోగ్య, మైండ్ షార్ట్ నైస్, శరీర దృఢత్వం వంటి ప్రయోజనాలను ఉంటాయన్నారు. అంతేకాకుండా క్రీడల వల్ల అనేక ఇతర ఉపయోగాలు కూడా ఉన్నాయని తెలిపారు. క్రీడలు ఆడటం భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా అత్యంత లాభదాయకమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకారులు అద్భుతమైన ఆదాయాన్ని సంపాదించడమే కాకుండా కీర్తి, ప్రజాదరణ పొందే అవకాశం కూడా ఉంటుందని గుర్తు చేశారు. కానుక మీరు ఒక నిర్దిష్ట క్రీడ లేదా ఆట వైపు మొగ్గ చూపితే ఈ రంగంలో మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చునని ఆమె తెలిపారు. ఇది స్పోర్ట్స్ అకాడమీలో చేరడం ద్వారా మీకు వీలైనంత ఎక్కువ సాధన చేయడం ద్వారా చేయవచ్చునని అన్నారు. ఫుట్‌బాల్ లేదా స్విమ్మింగ్ వంటి ఒక నిర్దిష్ట ఆటలో రాణిస్తే మీరు మంచి ట్రైనర్ కావచ్చునని తెలిపారు. ఈ స్పోర్ట్స్ అకాడమీ, పాఠశాల లేదా విశ్వవిద్యాలయాలలో శిక్షణ ఇచ్చేందుకు ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయన్నారు. క్రీడలు అనేది మిమ్మల్ని మీరు ఉత్సాహంగా, సంతోషంగా విశ్రాంతి తీసుకోవడానికి ఒక గొప్ప మార్గమని అన్నారు. ఈ కార్యక్రమం స్థానిక 4వ వార్డు మాజీ కౌన్సిలర్ బండారు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు క్రీడాకారులు ల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలి

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎ. అనిల



తాండూరు, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి. కావున విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఎ. అనిల విద్యార్థులకు సూచించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఎ. అనిల పదో తరగతి విద్యార్థులకు ప్రతి శనివారం ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు కావున విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రణాళిక ఏర్పరచుకొని, ఏర్పరచుకున్న ప్రణాళిక ప్రకారం విషయాలవారీగా చదువుకోవాలని తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఉపాధ్యాయులు సూచించిన ప్రణాళిక ప్రకారం చదువుకుంటే పరీక్షలను సునాయాసంగా రాయ వచ్చునని విద్యార్థులకు భరోసా కల్పించారు. సమయాన్ని వృధా చేసుకోకూడదని సూచించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాల సమయం ముగిసిన అనంతరం పరీక్షల సమయం ముగిసే వరకు చదువుపైనే శ్రద్ధ పెట్టాలని సూచించారు. సెల్ ఫోన్లు, టీవీలు చూడరాదని, తద్వారా సమయం వృధా అవుతుందనే విషయాన్ని గుర్తు చేశారు. సమయాన్ని వృధా చేయకుండా చదువుకుంటే, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హితబోధ చేశారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో పదో తరగతిలో 42 మంది బాలురు, 22 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. మొత్తం 64 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ శ్రేణుల్లో ఉత్తీర్ణులు కావడానికి తనతో పాటు ఉపాధ్యాయుల బృందం అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

### ప్రిన్సిపల్ జి. స్వాతి



**తాండూరు, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ పరిధిలోని అల్పసంఖ్యాకుల బాలికల ఆంగ్ల మాధ్యమం గురుకులంలో ఐదో తరగతిలో ప్రవేశాలకు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి బై.పి.సి, ఎం.పీ.సీ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపల్ జి. స్వాతి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగవ తరగతి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఐదో తరగతి ప్రవేశాలకు మైనార్టీ బాలికలకు 60 స్థానాలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. 20 స్థానాలకు గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓ.సి కులాల బాలికలకు రిజర్వేషన్ పద్ధతిన స్థానాలను కేటాయించడం జరుగుతుందని వివరించారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు గాను 40, 40 స్థానాలకు గాను 60 మంది మైనార్టీ బాలికలకు స్థానాలను కేటాయించడం జరిగిందని, మిగతా 20 స్థానాలకు ఇతరత్రా కులాల బాలికల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. మెరిట్ తో పాటు మొదట దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నాన్ మైనార్టీ బాలికల ప్రవేశాలకు డ్రా పద్ధతిన ప్రవేశాలు ఉంటాయని వెల్లడించారు. ఈనెల 28వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ పద్ధతి ద్వారా కానీ, నేరుగా ప్రిన్సిపల్ ను సంప్రదించి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం



**కారేపల్లి, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** తలసేమియా బాధవడుతున్న చిన్నారులకు సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తం కొరతతో ఇబ్బందులు వడుతున్న తలసేమియా చిన్నారులకు రక్తంను అందించటానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు స్వచ్ఛంధంగా వచ్చి రక్తందానం చేశారు. ఈసందర్భంగా సంకల్ప స్వచ్ఛంధ సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరు రవిచందర్ మాట్లాడుతూ తలసేమియా బాధవడుతున్న చిన్నారుల జీవితాలను కాపాడటానికి రక్తం కొరత లేకుండా చేయటానికి సంకల్ప సంస్థ యువకులు రక్తం దానం చేసేలా చైతన్యం చేస్తుందన్నారు. రక్తదానం వట్ల ప్రజలలో ఉన్న అపోహలు తొలగించటం చేస్తున్నామన్నారు. కారేవల్లిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువకులు ముందుకు వచ్చి రక్తం దానం చేయటం అభినందనీయమన్నారు. తలసేమియా బాధిత చిన్నారులకు రక్తం కొరత రా కుండా సమాజం వారికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు గంగారబోయిన మురళి, జంగా జోగిరెడ్డి, రెంటాల వినోద్, ధనుష్, రామ్కి, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో తురబో జిమ్ ప్రారంభం



**ఉప్పల్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ భాగాయత్ లో (తురబో జిమ్ ) ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి హాజరై జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఉప్పల్ భాగాయత్ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, ఫిట్నెస్ అభివృద్ధికి ఇలాంటి సదుపాయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిమ్ యాజమాన్యం విశాల్, సత్యం, శ్రీనివాస్ రెడ్డి ఈగ సంతోష్ ముదిరాజ్, విప్లవ్ రెడ్డి, యాది రెడ్డి స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.



## అనపర్తి ఎమ్మెల్యే కుమారుడి వివాహం

### వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నేతలు ఎమ్మెల్యేలు



**జగ్గంపేట, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడి రిసెప్షన్‌లో నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్‌విఎస్ అప్పలరాజు. ఈ కార్యక్రమంలో టిడిపి పెద్దలు వీవిఎస్ చౌదరి మండపేట ఎమ్మెల్యే జోగేశ్వరరావు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎస్‌విఎస్ వర్మ టిడిపి ఎమ్మెల్సీ ఉమ్మడి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు పనిచేయక అంధకారంలో కమలానగర్ బస్తీ



**అంబర్‌పేట, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని కమలానగర్ మురికివాడ బస్తీలో అంధకారం రాజ్యమేలుతుంది. మూసీ నదిని ఆనుకుని ఈ బస్తీలో గత కొన్ని నెలలుగా వీధి దీపాలు పనిచేయడం లేదు. దీంతో రాత్రుళ్లు బస్తీ వాసులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క దోమల బెడద, మరోపక్క అంధకారంతో బస్తీవాసులు సతమతమవుతున్నారు. రాత్రులు వీధి దీపాలు లేకపోవడం రోడ్లు సరిగా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాల సమస్యపై జిహెచ్ఎంసి అంబర్ పేట ఎలక్ట్రికల్ విభాగం అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గజ వాహనంపై శ్రీ కళ్యాణ శ్రీనివాసుడి కనువిందు

**చంద్రగిరి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఆదివారం రాత్రి శ్రీమన్నారాయణుడు గజవాహనంపై భక్తులను అనుగ్రహించారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

### గజ వాహనం - కర్మ విముక్తి..

రాజులను పట్టాభిషేకాది సమయాలలో గజాలపై ఊరేగిస్తారు. ఒక విశిష్ట వ్యక్తిని ఘనంగా సన్మానించాల్సి వస్తే గజారోహనం చేసే ప్రక్రియ నేటికీ ఉంది. ఈ వాహనసేవ దర్శనం వల్ల కర్మ విముక్తి కలుగుతుందని పురాణాల ద్వారా తెలుస్తోంది. స్వామి గజవాహనాన్ని అధిష్టించిన రోజేగాక, ఉత్సవాల వేళ తిరుమల తిరుపతి దేవస్థానం గజరాజులు పాలు పంచుకుంటాయి. వాహన సేవలో టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సామినేనికి నివాళుర్పించిన మాజీ ఎంపీ నామ

మధిర, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్): ముదిగొండ మండల మాజీ ఎంపీపీ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి శనివారం మృతి చెందారు. నాగమణి మృతి వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ముదిగొండ మండలం, మేడేపల్లి గ్రామంలో సామినేని హరిప్రసాద్ స్వగృహానికి వెళ్లి సామినేని నాగమణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం హరిప్రసాద్ తో మాట్లాడి పరామర్శించారు. నాగమణి అకాల మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మోరాంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వర రావు తో పాటు ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు,బీఆర్ఎస్ నాయకులు పోట్ల వెంకటప్రసాద్, బంక మల్లయ్య యాదవ్, ధనీయాకుల వీరాస్వామి, కోటి



అనంత రాములు, తోటమళ్ళగురు మూర్తి, మల్లెపల్లి శంకర్, కొత్తపల్లి నాగార్జున, వీరబాబు, కొమ్మూరి రమేష్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### డిహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్

**ఖమ్మం, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలు మార్చి 10 నుంచి 12 వరకు వేములవాడలో జరగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ కోరారు. ఈ సమావేశాల్లో దళిత హక్కులపై చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో దళిత హక్కుల పోరాట సమితి సమావేశం జిల్లా కన్వీనర్ యంగల ఆనందరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ,2014 నుంచి ఇప్పటి వరకు బడ్జెట్లో దళితులకు కేటాయిస్తున్న అంకెల్లో మార్పులు వస్తున్నాయి కాని అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు. దళితులకు కేటాయించిన బడ్జెట్లో సగం కూడా ఖర్చు చేయడం లేదని సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంకెలు పెంచితే దళితులకు ఉపయోగం జరగదని కేటాయించిన నిధులు ఖర్చు చేస్తేనే ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి దళితులకు కేటాయించిన నిధులను ఖర్చు చేయాలన్నారు. చెవేళ్ల డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం దళితుల పట్ల కక్ష పూరిత వైఖరితో వ్యవహరిస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులకు రక్షణ లేదని అనిల్ కుమార్ ఆరోపించారు. ఈ సమావేశంలో డిహెచ్ పిఎస్ నాయకులు యోబు,గోపి తదితరులు పాల్గొన్నారు




# ఈడీ తీరుపై మండిపడ్డ దర్శకుడు శంకరన్

### ఆస్తుల అటాచ్‌మెంట్ అక్రమమని వెల్లడి

కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'ఎంథిరన్' సినిమాకు సంబంధించి నమోదైన కాపీరైట్ ఉల్లంఘన కేసులో శంకర్‌కు చెందిన దాదాపు రూ.10 కోట్ల విలువైన మూడు స్థిరాస్తులను ఈడీ అటాచ్ చేయడంపై ఆయన మౌనం వీడారు. ఈడీ చర్యలపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కోర్టు తీర్పును పక్కనపెట్టి ఈడీ ఇలాంటి చర్యలకు పాల్పడటం తనని ఎంతగానో బాధించిందని ఆయన పేర్కొన్నారు. చెన్నై జోనల్ కార్యాలయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీసుకున్న చర్యలను ఉద్దేశించి పలు విషయాలను ప్రేక్షకుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నా. 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించి నిరాధారమైన ఆరోపణలను ఆధారంగా చూపించి నాకు సంబంధించిన మూడు స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేశారు. ఈ చర్య న్యాయపరమైన వాస్తవాలను తప్పుదోవ పట్టించడమే కాకుండా చట్ట పక్రియ దుర్వినియోగాన్ని సూచిస్తుంది. 'ఎంథిరన్' కాపీరైట్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు క్షుణ్ణంగా విచారణ జరిపి తీర్పునిచ్చిన విషయాన్ని హైలైట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాక్ష్యాధారాలు, ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించిన అసలైన హక్కులు తనకే ఉన్నాయంటూ అరూర్ తమిళనాథన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసుపై ఇప్పటికే న్యాయస్థానం తీర్పునిచ్చినప్పటికీ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని ఈవిధంగా ఈడీ నా ఆస్తులను అటాచ్ చేసింది. కాపీరైట్ ఉల్లంఘన అనేది జరగలేదని న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి ఇలా చర్యలు తీసుకోవడం నన్నెంతో బాధించింది' అని ఆయన పేర్కొన్నారు. తన కథ 'జిగుబా'ను కాపీ కొట్టి శంకర్ 'ఎంథిరన్' సినిమా తెరకెక్కించారంటూ అరూర్ తమిళనాథన్ అనే వ్యక్తి 2011లో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శంకర్ కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసు విషయమై ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) నివేదిక కూడా శంకర్‌కు వ్యతిరేకంగా వచ్చింది. జిగుబా కథకు, రోబో సినిమాకు మధ్య చాలా పోలికలు ఉన్నాయని తెలిపింది. శంకర్ కాపీరైట్ చట్టంలోని సెక్షన్ 63ని ఉల్లంఘించినట్లు ఆ వివరాల ఆధారంగా ఈడీ స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది.

# చిరంజీవి హీరోగా నాని చిత్ర నిర్మాణం

కోర్ట్ సినిమా అద్భుతంగా ఉంటుందని వెల్లడి

చిరంజీవి కథానాయకుడిగా నాని ఓ సినిమా నిర్మించనున్నారు. 'దసరా' ఫేం శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన నానితో 'ప్యారడైజ్'సినిమా చేస్తున్నారు. ఆ సినిమా పూర్తయ్యాక చిరంజీవి సినిమా మొదలుపెట్టే అవకాశం ఉందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి నిర్మాతగా నాని ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది చిత్రీకరణ ప్రారంభించుకోనుందని నాని స్వయంగా వెల్లడించారు. శుక్రవారం జరిగిన 'కోర్ట్' సినిమా కార్యక్రమంలో నాని మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్ జగదీశ్ దర్శకుడిగా నాని సమర్పణలో 'కోర్ట్' సినిమా తెరకెక్కింది. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది సినిమా. ఈ నేపథ్యంలో నాని ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఫస్ట్ హియరింగ్ విత్ మీడియా పేరుతో ఓ కార్యక్రమం ఏర్పాటు చేసి సినిమా విశేషాలు చెప్పుకొచ్చారు.'అందమైన ప్రేమకథ.. బలమైన డ్రామా.. గొప్ప సందేశం.. అన్నీ ఉన్న చిత్రం 'కోర్ట్: ది స్టేట్ వర్సెస్ నోబడీ'. దీని విషయంలో నేను అందరికీ ఓ మాట ఇస్తున్నా. సినిమా పూర్తయ్యే సరికి థియేటర్లలో ఉన్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా లేచి నిలబడి చప్పట్లు కొడతారని నమ్ముతున్నానని అన్నారు కథానాయకుడు నాని. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీశ్ తెరకెక్కించారు.

హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. శివాజీ, సాయికుమార్, హర్ష వర్ధన్, రోహిణి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాలో స్పృశించిన అంశం చాలా సున్నితమైనది. ఇలాంటి కథలు చెప్పేటప్పుడు చిన్న ఒత్తు, పొల్లు కూడా పక్కకు పోకూడదు. అందుకే దర్శకుడు జగదీశ్ దీనికోసం చాలా రీసెర్చ్ చేశాడు. అలాగే హర్ష - శ్రీదేవి నటన.. వాళ్ల అందమైన ప్రేమకథ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా పూర్తయ్యే సరికి తప్పకుండా అందరికీ పోక్సో చట్టం గురించి ఓ అవగాహన వస్తుంది. ఇది తప్పకుండా పెద్ద బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని వాస్తవ సంఘటనల్ని.. దాని తాలూకా కేసుల్ని ఆధారం చేసుకుని ఫిక్షనల్‌గా ఈ చిత్ర కథను అల్లుకున్నాం. నాని నిర్మాణంలో చేయడం వల్ల ఇది మరింత ఎక్కువ మందికి చేరువ చేసే అవకాశం దొరికింది. పోక్సో చట్టానికి సంబంధించిన ఓ సున్నిత అంశాన్ని ఈ సినిమాలో చర్చించనున్నామని అన్నారు దర్శకుడు రామ్ జగదీశ్. నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ.. నాకు కోర్టు రూం డ్రామా చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ కథ విన్నప్పుడు అందరికీ స్ఫూర్తినిచ్చే సినిమా అవుతుందని పించింది. దీన్ని చూశాక తప్పకుండా న్యాయ వ్యవస్థపైనా.. న్యాయవాదులపైనా గౌరవం రెట్టింపవుతుందని నమ్ముతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్ష్ రోషన్, దీప్తి గంటా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# హిచ్‌కాక్ రెండో ఎడిసన్ ప్రారంభించిన చిరు



ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ,ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 18న ఈ పుస్తకం ఫస్ట్ కాపీ విడుదలై, పుస్తకాలన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ సెకండ్ ఎడిషన్ తీసుకొచ్చారు. దీనిని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... 'హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవి పాడి మరిన్ని సంకల్పించాలి' అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.

NIGHA TV
కలం నిఘా తెలుగు దినపత్రిక
నిఘా టివి ఛానల్
కలం నిఘా దినపత్రిక
కలం నిఘా వెబ్ సైట్
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో
వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
కలం నిఘా తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను,
ఆసక్తి అనుభవం కలిగిన వారు
సంప్రదించగలరు.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని
రిపోర్టర్లునియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను
కలం నిఘా తెలుగు దినపత్రిక
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబరుకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
7386458408

## మల్క కొమరయ్యను ఆశీర్వదించండి

### నిజామాబాదు ఎంపీ అరవింద్



**నిజామాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యను ఆశీర్వదించి గెలిపించాలని, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం అన్నారు. రాష్ట్రంలోని రైతులను, ప్రజలను ఇబ్బందుల పాలు చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు ఎలాంటి న్యాయం చెయ్యలేదన్నారు. కాబట్టి బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య ను గెలిపించాలన్నారు.

**సమస్యల పరిష్కారానికి కృషి:**

**ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య**

ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమరయ్య అన్నారు. నిజామాబాద్ లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో అయన మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో డిఎస్సీ వేయలేదని, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యలకు ఫీజు రీయంబర్స్మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నరన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనకు వచ్చే ఎమ్మెల్సీ జీతాన్ని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు వెచ్చిస్తానన్నారు.

## తెలంగాణలో బర్డ్ ఫ్లూ భయం మొదలు

### చౌటుప్పల్‌లో తొలి కేసు నమోదు

### ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల ప్రజల ఆందోళన



**నాగారం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కోళ్ల నుండి సంక్రామించే బర్డ్ ఫ్లూ వ్యాధి భయంలో తెలంగాణ ప్రజలు. రోజు రోజుకు కోళ్ల నుండి వచ్చే బర్డ్ ఫ్లూ వ్యాధి భయంలో తెలంగాణ ప్రజలు, నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో బర్డ్‌ఫ్లూ మొదటి పాజిటివ్ కేసు నమోదైందని పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు శనివారం ధృవీకరించారు. ఈ వ్యాధి పై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పౌల్ట్రీ నుండి ఒక కిలోమీటరు పరిధిలో ఇతర వ్యక్తుల ప్రవేశాన్ని సంబందిత అధికారులు పరిమితం చేశారు. కల్లింగ్ ఆపరేషన్ ఇప్పటికే ప్రారంభించారని, గ్రామం చుట్టుపక్కల ప్రభావిత ప్రాంగణానికి ఒక కిలోమీటరు పరిధిలోని ఇతర పౌల్ట్రీలతో పాటు వ్యవసాయ క్షేత్రంలో బయో సేఫ్టీ చర్యలు ప్రారంభించారు. బర్డ్‌ఫ్లూ వ్యాప్తిని అరికట్టేందుకు పౌల్ట్రీ ఫారాల్లో వచ్చే 15 రోజుల పాటు ఆంక్షలను విధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అనుమానాస్పద పరిస్థితుల్లో పెద్ద ఎత్తున కోళ్ల ఆకస్మిక మృతిపై సమాచారం అందుకున్న వెటర్నరీ వైద్యుల బృందం పాశం శివ అనే రైతుకు చెందిన పౌల్ట్రీ ఫారమ్‌ను పరిశీలించి నమూనాలను సేకరించింది, వైద్యులు నమూనాలను భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్‌కు పంపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రిపోర్ట్ త్వరలో వస్తుందని, వ్యాధి ఎలా వస్తుందని పూర్తి సమాచారం వస్తుందని అంత వరకు ప్రజలు ఆందోళన చెందవద్దని, భయభ్రాంతులకు గురి కావద్దని వైద్యులు తెలిపారు.

## రైల్లో గంజాయి పట్టివేత




**మధిర, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** భువనేశ్ నుండి కోణార్క్ వెళ్ళు రైల్లో తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ప్రొబేషనల్ అండ్ ఎక్సైజ్ సీఐ జె.రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం గంజాయి రవాణాపై ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి ఖమ్మం జి.నాగేందర్ ఆదేశాల మేరకు నిఘా పెరగడంతో అక్రమారులు గంజాయిని రైళ్లలో తరలిస్తున్నారని తెలిపారు.రైళ్లలో గంజాయి తరలిస్తున్నారన్న విషయాన్ని పసిగట్టి రైళ్లలో తనిఖీలు మరింత పెంచామని తెలిపారు.ఈ నేపథ్యంలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో తనిఖీలు నిర్వహిస్తుండగా బ్యాగులో సుమారు 8 కిలోల ఎండు గంజాయి గుర్తించామని తెలిపారు.ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ ఐ సి.జనార్ధన్ రెడ్డి, సిబ్బంది ఎస్ డి రజాలి, ఎస్ కె రియాజ్, ఎస్ కె ముస్తఫా, బి.నాగరాజు పాల్గొన్నారు.

# జల్ పల్లిలో నకిలీ ఆసుపత్రి సీజ్

- కిడ్నీ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను మోసం చేస్తున్న డా. అత్తావుల్లా
- రోజుకు 200 నుండి 300 మంది పేషెంట్లు
- ఒక్కొక్కరి నుండి రెండు నుండి మూడు వేల నగదు వసూలు
- షో కాజ్ నోటీసు జారీ చేసిన ఆయుర్వేద డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పృథ్వీ రాజ్




**మహేశ్వరం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** కిడ్నీ, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను లక్ష్యంగా చేసుకొని పర్మిషన్ లేని హాస్పిటల్‌ను ఏర్పాటు చేసుకొని, సొంతంగా మందులను తయారు చేసుకుని మోసం చేస్తున్న డా.అత్తావుల్లా బాగోతం బట్టబయలు చేశారు వైద్య అధికారులు. మన తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి రోజుకు సుమారు 200 మంది వరకు వైద్యం కోసం జల్పల్లికి వస్తుంటారు. ఒక రోగి నుండి సుమారు 2500 నుండి 3500 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఎలాంటి అర్హత లేకుండా ఆస్పత్రులు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ క్లినిక్ పై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కొరడా ఝులిపిస్తుంది. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి పురపాలక సంఘం పరిధి జల్ పల్లి గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా అర్హత లేకుండా నిర్వహిస్తున్న డా. అత్తావుల్లా ఖాన్ ప్రైవేట్ దవాఖానపై ఆయుష్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. అక్కడ పనిచేస్తున్న వైద్యుల అర్హతలు చూసి ఆయుష్ టీం అవాక్కయ్యారు. ఎలాంటి ప్రభుత్వ అర్హత లేని వైద్యులచే ప్రజలకు వైద్య సేవలు చేస్తున్నారని, ఆయుష్ డ్రగ్ చట్టాలను ఉల్లంఘించి నందుకు క్లినిక్ ని సీజ్ చేశారు. అనంతరం యునాని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ బి. అనుదీప్ తో కలిసి ఆయుర్వేద డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ కె పృథ్వీ రాజ్ మాట్లాడుతూ యూట్యూబ్, సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు నిర్వహిస్తూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో డా. అత్తావుల్లా ఖాన్ ప్రైవేట్ క్లినిక్ క్యాంపులు నిర్వహిస్తూ అమాయక ప్రజల నుండి వేలలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు మాకు ఫిర్యాదులు రావడంతో ఈనెల 12వ తేదీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేయగా అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఆ తనిఖీలలో ఆయుర్వేద తయారీ, లైసెన్స్ తీసుకోకుండా లేబుల్ లేని మందులు వాటిపై ఎలాంటి ఎమ్.ఆర్.పి లేకుండా విక్రయాలు నిర్వహిస్తూ మోసం చేస్తున్నట్లు గుర్తించామని అన్నారు. ప్రభుత్వ ఉల్లంఘనలకు పాల్పడినందుకు వాటిని పరిగణనలోకి తీసుకుని తమ సిబ్బందితో క్లినిక్‌లో ఉన్న మందులతో పాటు ఆసుపత్రి ప్రాంగణానికి చట్టపరమైన నిబంధనల ప్రకారం సీజ్చేశామని. 15 రోజుల్లోగా లిఖిత పూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ యాజమాన్యం డాక్టర్ అత్తావుల్లా ఖాన్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు.

## ఉమర్ కాలనీలో బాక్స్ క్రికెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వాదే ఉమర్ కాలనీలో బాక్స్ క్రికెట్ ను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశంలో క్రికెట్ కు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. కాస్త తీరిక కొద్దిగా ఖాళీ ప్రదేశం దొరికితే చాలు, చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ క్రికెటర్లు అయిపోతుంటారన్నారు. బ్యాట్, బాల్ తో తమ ప్రతాపం చూపిస్తుంటారన్నారు. కానీ మారుతున్న పరిస్థితుల్లో నగరాల్లో ఖాళీ స్థలాలు కనుమరుగైపోయి క్రికెట్ ఆడుకోవడానికి కొద్దిపాటి స్థలం కూడా లేకుండా పోతోందన్నారు. ఈ సమస్యకు పరిష్కారంలా 'బాక్స్ క్రికెట్' పుట్టుకొచ్చిందన్నారు. వయసుతో పాటు ఆడ, మగ అనే సంబంధం లేకుండా క్రికెట్ పై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఇప్పుడు కాస్త సమయం దొరికితే.. వెంటనే 'బాక్స్ క్రికెట్'లో వాలిపోతున్నారు. బాక్స్ క్రికెట్ కు ఆదరణ పెరుగుతుండటంతో రాష్ట్రంలో బాక్స్ క్రికెట్ గ్రౌండ్లు పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్నాయన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడారంగంపై దృష్టి మరల్చడానికి ఏదో గొప్ప ప్రయత్నమని ప్రతి యువత అన్ని రంగాల్లో రాణించాలని సబితా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ అబ్దుల్లా సాధి, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్ , మాజీ ఎంపీటీసీ శంషుద్దీన్, బాలాపూర్ మాజీ సర్పంచ్ సయ్యద్ హామద్, అలీ మన్సూరి, దస్తగిరి, ఆరిఫ్ అలీ, మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, సయ్యద్ అబ్బాస్, బాక్స్ క్రికెట్ గ్రౌండ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



దుబాయ్ లో జరుగుతున్న ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ చూస్తున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు, తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ సెక్రెటరీ జయేష్ రంజన్. – ఉప్పల్ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):



శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సూర్యప్రభ వాహనంపై స్వామివారు చప్పరము వాహనంపై అమ్మవారు మంగళ వాయిద్యాలతో మేల తాళాలతో నాలుగు మాడవీధులు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, లోకేష్ యాదవ్, రజిని సురేష్ భద్రయ్య ఆలయ అధికారులు పోలీసు యంత్రాంగం తిమ్మప్ప, భక్తులు పాల్గొన్నారు. – శ్రీకాళహస్తి ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్)

## నల్లమల అడవిలో ఎంపీ శబరి కాలి నడక

- వందలాది మంది భక్తులతో శ్రీశైలం చేరుకోనున్న శబరి
- భక్తులకు ప్రభుత్వం, దాతల సేవలు భేష్





**శ్రీశైలం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** భూకైలాసంగా విరాజిల్లుతూ భక్తుల కోర్కెలు తీరుస్తున్న శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దర్శించుకునేందుకు వందల కిలోమీటర్లు దూరం కాలినడకన నల్లమల అరణ్యం గుండా భక్తులు వస్తున్నారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం నల్లమల అరణ్యంలోని పెచ్చేరువు చెంచుగూడెంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కాలినడక భక్తులను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కాలినడకన నల్లమల అరణ్యం గుండా శ్రీశైలం పుణ్య క్షేత్రం వచ్చే భక్తులకు ప్రభుత్వం, దాతలు అందిస్తున్న అన్ని సేవలు మెరుగ్గా ఉన్నాయని, అడవిలో భక్తులకు ఎలాంటి లోటు లేకుండా నంద్యాల జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఆహారం, వైద్యం, తాగునీరు, అందుబాటులో అంబులెన్సు సదుపాయం అందిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అన్నిశాఖ అధికారులు సమన్వయం ముందుకు సాగుతున్నారని ఎంపీ శబరి వివరించారు. పెచ్చేరువులో దాతల అన్నదానం కేంద్రాలు, ప్రభుత్వ మెడికల్ క్యాంపులు, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ, శ్రీశైల శివ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సందర్శించి, స్వయాన డాక్టర్ అయినా ఎంపీ శబరి ఉచిత మెడికల్ క్యాంపులో కాలి నడకన పెచ్చేరువు చేరుకున్న భక్తులకు వైద్య సేవలు అందించారు. దాతలు ఏర్పాటు చేసిన అన్నదానం కేంద్రంలోనే ఎంపీ శబరి భోజనం చేసి భక్తులకు అందుతున్న నాణ్యమైన ఆహారాన్ని పరిశీలించారు.

## విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి




**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అన్ని సౌకర్యాలు ఉన్న విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించిన ఉత్తరాంధ్ర కాకినాడకు చెందిన న్యాయవాదులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఆదివారం విశాఖ జిల్లా కోర్టు ఆవరణలోని విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లి కిరాతకానికి నిత్యశ్రీ బలి



**డోర్నకల్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** డోర్నకల్ మండలం జోగ్యతండా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. కన్నతల్లి ఉషా అక్రమ సంబంధాలకు అడ్డువస్తున్నారని కన్నతల్లి యమ పాశంగా మారి వరుణ్ తేజ్ (7) నిత్యశ్రీ (5) చిన్నారులకు కూల్ డ్రింక్స్ లో గడ్డి మందు కలిపి చిన్నారులకు ఫిబ్రవరి 5వ తారీఖున తాపించింది. 17,రోజుల నుంచి చావు బ్రతుకుల మధ్య హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్ లో పోరాటం చేస్తున్న వరుణ్ తేజ్, నిత్య శ్రీ, ప్రాణాపాయ స్థితిలో నుంచి బయటపడ్డ వరుణ్ తేజ్, అర్ధరాత్రి సమయంలో మృతి చెందిన నిత్య శ్రీ.. నిత్యశ్రీ మృతితో జోగ్యతండా గ్రామం కన్నీటి సముద్రంలో మునిగిపోయింది. హైదరాబాద్ పోస్టుమార్టం నిమిత్తం స్వగ్రామం జోగ్యతండాకు రానున్న చిన్నారి పార్థివదేహం చిన్నాలని చంపాలని చూసిన కన్నతల్లిపై గ్రామంలో ప్రజలు తిరగబడే అవకాశం ఉంది. ఉష పై డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో 15, రోజుల క్రితమే ఫిర్యాదు చేసిన చిన్నారుల నాయనమ్మ బుజ్జి.ఈ కుట్ర కోణంలో ఉషా వెనుక ఎంతమంది ఉన్నారు. చిన్నారులను చంపాలని ఉషకు ఎవరు సలహా ఇచ్చారు.వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో ముఖ్యంగా ఉషా వాడిన పోన్ డేటాను పోలీసులు పరిశీలిస్తే అసలుకి నిజ నిజాలు వెలుగులోకి వస్తాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చిన్నారి నిత్యశ్రీ న్యాయం జరగాలి. అభం శుభం తెలియని చిన్నారులను ప్రాణం తీయాలని చూసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామంటున్న గ్రామస్తులు. నిత్య శ్రీ బ్రతకాలి అంటూ మండల ప్రజలు కోరుకున్నారు. దేవుని వేడుకున్నారు. కానీ చిన్నారి మృతితో ఇటు జోగ్యతండాలో. డోర్నకల్ మండల వ్యాప్తంగా ప్రజలు కన్నీళ్లు మున్నీరు వినిపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పురావృతం కాకుండా అధికారులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డోర్నకల్ మండల ప్రజలు కోరారు.

# మైనారిటీలు కాంగ్రెస్‌కు ఓటు వేసే పరిస్థితుల్లో లేరు

- పట్టభద్రులు , టీచర్స్‌తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగుడ సాధించలేదు
- కాంగ్రెస్ సర్కార్ మైనార్టీలను చిన్నచూపు చూస్తుంది
- మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారు
- బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా



**కరీంనగర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని, మైనార్టీలను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్‌కు ఈ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా తెలిపారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఫ్సర్ పాషా మాట్లాడుతూ పట్టభద్రులు, టీచర్స్‌తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనవడ సాధించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టభద్రుల, టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడి 14నెలలు గడిచినా నేటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్య వ్యాపారి అని, నిరుద్యోగుల సమస్యల కోసం ఏనాడు ఆయన మాట్లాడింది, కొట్లాడింది లేదని ఘాటుగా విమర్శించారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, అందుకే పట్టభద్రులు, టీచర్స్ తమ ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పాలన చేతకాకుండా మొద్దు నిద్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా చేయాల్సిన బాధ్యత టీచర్స్, పట్టభద్రులపైనే ఉందన్నారు. ప్రధానంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగి బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. అందుకే కాంగ్రెస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా నిలబెట్టే లేకపోయిందని ఎద్దేవా చేశారు. కమిషన్ల ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతుందని, ప్రజా భవన్ వేదికగా ఈ తంతు జరుగుతుందన్నారు. మైనార్టీలు గుడ్డిగా కాంగ్రెస్ కు ఓటు వేసే రోజులు పోయాయన్నారు. మైనార్టీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, మైనార్టీలకు మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షాదాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, కార్యదర్శి సాబీర్, ఉపాధ్యక్షుడు సైద్, ఫయాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com